17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 11 జనవరి 2024 | పేజీలు : 11


## జడ్పీ నిర్మాణ పనుల్లో వేగం పెంచండి



- ఫిబ్రవరి చివరికల్లా పూర్తి కావాలి
- అంగన్వాడీ, మహిళ భవనాలు కూడా పూర్తి చేయాలి
- ఇంజినీర్లకు జడ్పీ చైర్ పర్సన్ సునీతారెడ్డి ఆదేశం

3లో

## పట్టుబడ్డ కల్తీ అల్లం వెల్లుల్లి ఫేస్ట్ తయారీ ముఠా

- ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు
- వెల్లడించిన జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 10)ః కల్తీ అల్లం వెల్లుల్లి ఫేస్ట్‌ను తయ్యారు చేసే ముఠా పట్టుబడ్డారని జిల్లా ఎస్పి ఎన్ కోటిరెడ్డి తెలిపారు. బుధవారం వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ పట్టణ పరిదిలోని డైమండ్ హోటల్ దగ్గర వాహనాలని తనిఖి చేస్తున్న క్రమంలో ట్రాలి ఆటో నెంబర్ టిఎస్ 06 యుబి 6749లో ఒక వ్యక్తి హైఫై టేస్టీ కింగ్ టైగర్ అనే పేరుతో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ డబ్బాలు గల కాటన్‌లను గుర్తించడం జరిగిందన్నారు. వాటిపై పోలీస్‌లకు అనుమానం రావడంతో అతన్ని విచారించగా అసలు విషయం బయటపడిందని అన్నారు. ఆ ఇద్దరు వ్యక్తుల్లో మనుషుక్ (51), అజిత్ చరన్య (35)లు అత్తాపూర్ నుండి వికారాబాద్‌కు కల్తీ అల్లం వెల్లుల్లి ఫేస్టును విక్రయించడానికి గత కొంత కాలం నుండి తరలిస్తున్నట్లు తెలిపారు. ఇదే తరుణంగా మంగళవారం వికారాబాద్‌కు కల్తీ అల్లం వెల్లుల్లిని వికారాబాద్‌కు తరలిస్తుండగా పట్టుబడ్డట్లు తెలిపారు. కల్తీ అల్లం వెల్లుకి తయ్యారు చేయడానికి వెల్లుల్లి పొట్టు, యాసీడ్స్, వివిధ రకాలైన కెమెకల్స్‌తో తయ్యారు చేస్తారనితెలిపారు. ఇది తయ్యారు చేసే అత్తాపూర్‌లో కూడా తనిఖీలు చేయగా



కల్తీ అల్లం వెల్లుల్లి డబ్బలు 30 కాటన్లు, 30 కేజీల అల్లం వెల్లుల్లి పేస్ట్, 4 చిన్న డ్రమ్ములు, కెమికల్స్, యాసిడ్స్ ను సుమారు 11.14 క్వింటల్స్ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ను స్వాదీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందన్నారు. నకిలీ అల్లం వెల్లుల్లి తయ్యారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుకున్న వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చాకచక్యంగా వ్యవహరించి అక్రమ దందా చేసే వ్యక్తులకు కళ్లెం వేసి టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్‌ను జిల్లా ఎప్పి ఎన్.కోటిరెడ్డి అభినందించారు.

## అనుమతులు లేని వెంచర్ విషయంలో ఘర్షణ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 10) ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా సమీపంలో అనుమతులు లేని వెంచర్ విషయంలో బుధవారం జరిగిన ఘర్షణలో ఎంపీపీ దంపతులకు గాయాలయ్యాయి. ఆమనగల్లు ఎస్సై బలరాం కథనం ప్రకారం తండా సమీపంలోని అనుమతులు లేని వెంచర్ నిలువుదల కోసం ఎంపీ ఓ శ్రీలత, గ్రామ కార్యదర్శి వెంకటయ్య లు వెంచర్ వద్దకు చేరుకోగా అప్పుడే ఆమనగల్లు ఎంపీపీ అనిత ఆమె భర్త విజయ్ కుమార్ తో కలిసి అక్కడకు చేరుకున్నారు. ఈ సమయంలో అధికారులు వెంచర్ లోని జండాలను తొలగిస్తున్న సమయంలో వెంచర్ పర్యవేక్షకులు మేడిగడ్డ తాండకు చెందిన రవీందర్ నాయక్ ఎంపీపీ దంపతుల మధ్య మాట మాటపెరిగి వాగ్వివాదం జరిగి దాడి చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ ఘర్షణలో ఎంపీపీ అనితకు ఆమె భర్త విజయ్ కు గాయాలయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఎంపీపీ అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## చెంచుల జీవనోపాధికి మెరుగైన వసతులు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 10)ః చెంచుల జీవనోపాధి కొరకు మెరుగైన వసతుల కల్పన కల్పించేందుకు సంబంధిత అధికారులు ప్రణాళి కలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. జన్ మన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా చెంచు కుటుంబాల అభి వృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చిన 11 పనుల అమలు తీరుపై కలెక్టర్ సమీ క్షించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ... జిల్లాలో గుర్తించిన చెంచులకు మెరుగైన జీవనోపాధి కల్పన కొరకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఇందులో భాగంగా ఆధార్ కార్డు లేని వారికి వెంటనే ఎన్రోల్మెంట్ చేయాలని, తహసిల్దార్ కార్యాలయాల ద్వారా వారికి కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని మిగతా 3లో

## గంజాయి కలిపిన చాక్లెట్లు విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్

- 42 ప్యాకెట్లలో 8 కిలోల గంజాయి పట్టివేత - విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి



కొత్తూరు, మేజర్‌న్యూస్(జనవరి 10): కొత్తూరు పరిసర ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను టార్గెట్‌గా చేసుకొని గంజాయి కలిపిన చాక్లెట్లను విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి నుండి 42 ప్యాకెట్లలో 8 కిలోల గంజాయిని పట్టివేసినట్లు శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం కొత్తూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒడిస్సా రాష్ట్రంకు చెందిన దీరేంద్ర బెహర, సోమనాథ్ బెహర, సూర్యమని సాహులతో పాటు పరారిలో ఉన్న మరొ వ్యక్తి ఒడిస్సా నుండి గంజాయి కలిపిస చాక్లెట్లు తీసుకువచ్చి ఇక్కడ విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు అందిన విశ్వసణీయ సమాచారం మేరకు ప్రత్యేక నిఘా పెట్టి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేయగా మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. అరెస్ట్ చేసిన ముగ్గురు స్థానికంగా 8 షాపుల్లో గంజాయి కలిపిన చాక్లెట్లు అమ్మకాలు జరిపారని, స్కూల్, కాలేజీ విద్యార్థులే టార్గెట్‌గా గంజాయి అమ్మకాలు చేసినట్లు డిసిపి తెలిపారు. సైబరాబాద్ పరిధిలో నార్కోటిక్ కేసులు



ఎక్కువగా నమోదయ్యాయని, వీటిని ఎక్కడ తయారు చేశారు, గంజాయితో పాటు చాక్లెట్లలో ఏమేమి కలిపారు అనేది విచారణ చేస్తున్నట్లు డిసిపి నారాయణరెడ్డి వివరించారు. పట్టుబడిన వారి వద్ద నుండి 42 ప్యాకేట్లలో 8 కిలోల గంజాయి చాక్లెట్లు ఉన్నట్టు గుర్తించడం జరిగిందని ఆయన వెల్లడించారు. గంజాయి కలిపిన చాక్లెట్లను ప్రతి రోజు వాడే వారికి మాత్రమే విక్రయిస్తున్నట్లు, వాటిని షాపుల్లో దాచి అమ్మకాలు సాగిస్తున్నట్లు డిసిపి తెలిపారు. గంజాయి విక్రయాలకు పాల్పడితే ఎంతటి వారైనా ప్రభుత్వం, పోలీసుశాఖ ఉపేక్షించబోదని డిసిపి నారాయణరెడ్డి హెచ్చరించారు.



## స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడిగా కాసోజు రాము



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 10 )ఆమనగల్లు మండల స్వర్ణకారుల సంఘం నూతన అధ్యక్షునిగా కాసోజు రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశం అధ్యక్షుడు బ్రహ్మచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షునిగా రాము, ప్రధాన కార్యదర్శిగా రవికిరణ్, కోశాధికారిగా జగదీశ్వర చారి, ఉపాధ్యక్షులుగా వివేకానంద, కిరణ్, రామాచారి గౌరవ సలహాదారులుగా జగదీశ్వర చారి, రాజేశ్వర చారి, రామచంద్రచారి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా మధు వెంకటేష్ సురేష్ సాంబమూర్తి వెంకటేష్, యాదగిరి సుభాష్ జగన్ రంగాచార్యులను ఎన్నుకున్నారు ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు సన్మానించి అభినందించారు.

## యాచారం ప్రాథమిక సహకార సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

### పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 10): యాచారం ప్రాథమిక సహకార సంఘం 2024 సంవత్సరం నూతన క్యాలెండర్ ను పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. బుధవారం అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సహకార సంఘం రైతుల కోసం నూతన క్యాలెండర్లను ఆవిష్కరిస్తామని తెలిపారు. ప్రతి రైతు నూతన సంవత్సర శుభాకాంక్ష లతో సహకార సంఘాన్ని ప్రతి ఒక్కరు అభివృఎద్ధికి సహకరించాలని కోరారు. జనవరి మాసంలో రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదయ్య డైరెక్టర్లు కొండ మధుకర్ రెడ్డి. గోరిగే ఐలయ్య .మద్దెల శశికళ. మక్కపల్లి స్వరూప. లక్ష్మయ్య. సీఈవో నాగరాజు .క్యాషియర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్ల మరమ్మతులు చేయించుకున్న ఓంనగర్ కాలనీవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 10) : ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ 18వ వార్డులో మాజీ వార్డ్ మెంబర్ నవీన్ ముదిరాజ్ అన్నారు. బుధవారం ఓం నగర్ కాలనీవాసులు సొంత నిధులతో రోడ్లను మరమ్మత్తులు చేయించుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఎన్నికల ముందు నా నా హడావిడి చేసి తమ కాలనీలో రోడ్లు వేస్తున్నామని నిధులు మంజూరయ్యాయని చెప్పి నెలలు గడుస్తున్న ఇంతవరకు రోడ్లు వేయడం లేదన్నారు. దీంతో ఈ విషయాన్ని బిజేఎంసీ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేదన్నారు. కాలనీవాసులు అందరం కలిసి సొంత నిధులను వేసుకొని రోడ్లను మరమ్మత్తులు చేయించుకున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

★ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్



కందుకూరు మేజర్ న్యూస్ (జనవరి 09): క్రీడలలో గెలుపోవటం సహజమని పిఏసిఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ అన్నారు. కందుకూరు మండల గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో 20 గ్రామ పంచాయతీలు పాల్గొనగా అందులో మొదటి బహుమతి ఆకులమైలారం గ్రామం గెలుపొందింది, ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో క్రీడాకారులు సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, పిఏస్సి చైర్మన్ చంద్రశేఖర్, సర్పంచ్ గొరిగె కళమ్మ క్రీడాకారులకు బహుమతులు అందజేశారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... గ్రామాలలో క్రీడాలు ఎంతో అవసరమని యువతను ప్రోత్సహించి ముందుకు నడిపిస్తే గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యాలవుతారని ఈ సందర్భంగా తెలిపారు క్రీడలలో గెలుపోటములు సహజమని స్నేహభావంతో స్వీకరించాలని తెలిపారు ఓటమి విజయానికి నాంది అని పేర్కొన్నారు. 20 కి పైగా గ్రామాలు రావడం చాలా సంతోషకరం ఇలాంటి కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు గ్రామంలో మనకు ఎంతో అవసరం గ్రామ యువత క్రమశిక్షణ ముందుండి నడిపించాలి సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడ్ల రామిరెడ్డి, వార్డు సభ్యులు అచ్చన మల్లయ్య, ఎడ్ల అమరేందర్ రెడ్డి, బండారి బీరప్ప, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## దళిత బంధు అందజేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 10): ఇప్పటికే దళిత బంధు పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు దళిత బంధు అమలు వచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకకు బుధవారం కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ విభాగం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కందుకూరు మండలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 325 మంది దళిత బందుకు దరఖాస్తు చేసుకొని బ్యాంకులో ఖాతాలు కూడా పూర్తి చేసుకున్నామని పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా ఆర్థిక స్వావలంబనకు, దళితులు ఎదుగుతుంటే అభివృద్ధికి నోచుకోలేని కాంగ్రెస్, ఎన్నికల సందర్భంగా దళిత బందును 10 లక్షల నుంచి 12 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ , దాన్ని మరిచిపోయిందన్నారు. ఇప్పటికే ఎంపిక చేసిన దళిత బంధు లబ్ధిదారులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. దళిత బంధు కోసం లబ్ధిదారులు బ్యాంకుల్లో ప్రారంభించిన బ్యాంకు అకౌంట్లను ప్రభుత్వం ఫ్రీజ్ చేసిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దళిత బంధు పథకం రాష్ట్రానికి సంబంధించినది కాబట్టి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని వివరించినట్లు వారు తెలిపారు. చిర్ర సాయిలు, గుయ్యని సామయ్య, పారిజాతం, బర్కం వెంకటేష్, తాండ్ర దేవేందర్, రాములు, గాదె రవి, రామకృష్ణ, రాజు, కృష్ణ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ శశాంకను మర్యాద పూర్వకంగా కలిసిన ఏనుగు జంగారెడ్డి



కందుకూరు,మేజర్ న్యూస్ (జనవరి 10): రంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ శశాంక ను జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్, టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏనుగు జంగారెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరు మండల సమస్యల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు జంగారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యువనాయకుడు నరేందర్ నాయక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతిని పురస్కరించుకుని క్రీడలు ప్రారంభం



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 10):సంక్రాంతి పండుగ పురస్కరించుకుని మండలంలోని కందుకూరు గ్రామంలో క్రీడా పోటీలు భాగంగా కబడ్డీ, క్రికెట్ లు ప్రారంభించారు.కార్యక్రమంలోఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, బర్కం వెంకటేష్, మన్నే సురేందర్ ముదిరాజ్, సరికొండ మల్లేష్, జగన్, ఉదయ్, కృష్ణ, జగదీష్, రాజశేఖర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలో రాణించాలి

▶▶ వివేకానంద జయంతి సందర్భంగా క్రీడా పోటీలు

▶▶ ఐదు రోజులపాటు సగనున్న క్రీడలు



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 10) యువత క్రీడల్లో రాణించాలని నూకం కృాఎష్ణ (అంబ్రోస్) అన్నారు. బుధవారం అనంతరం ఆయన మాట్లాడుతూ యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా 12 నుంచి 16 వరకు గ్రామంలోని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు క్రికెట్ క్రీడాపోటీలు సాగనున్నయని వారు తెలిపారు. ఈ క్రికెట్ పోటీలు గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో 8 జట్లు తలపడనున్నాయనిఅన్నారు. ప్రథమ , ద్వితీయస్థానంలో నిలిచిన జట్లకు నగదు బహుమతులను పోలీస్ శాఖ అధ్వర్యంలో అందిస్తామని తెలిపారు. యువకులు, విద్యార్థులు ప్రతి రోజూ క్రీడలు ఆడాలని సూచించారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని చెప్పారు. పోటీలతో మానసికోల్లాసంతో పాటు శారీరక దృాఎఢత్వం సాధ్యమని అన్నారు. ఆర్గనైజర్స్ గా కొండావురం కృాష్ణ, బండి కాశీనాథ్, గుండెమోని రాఘువేందర్, శంకర్ , భరత్ , యాదగిరి ఉన్నట్లు పేర్కొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి :సిఐ విష్ణువర్ధన్ రెడ్డి



కందుకూరు మేజర్ నుంచి జనవరి 10 గ్రామీణ యువత క్రీడలో రాణించాలని సిఐ విష్ణువర్ధన్ రెడ్డి సూచించారు కందుకూరు మండలం సేవాలాల్ సేన ఆధ్వర్యంలో సేవాలాల్ సేన క్రికెట్ టోర్నమెంట్ ఎన్టీఆర్ నగర్ తండాలో మండల స్థాయి క్రీడలు నిర్వహించారుఈ టోర్నమెంట్ రఘురాం రాథోడ్ సహాయ సహకారంతో నిర్వహించిన క్రీడా పోటీలకు ముగింపు కార్యక్రమంలో భాగంగా విజేతలకు బహుమతి అందజేసే కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా చైర్మన్ చంద్రశేఖర్, సీఐ విష్ణువర్ధన్ రెడ్డి రెడ్డి, అనోజీగూడ సర్పంచ్ కాకి ఇందిరమ్మ దశరథ , ఆకులమైలారం సర్పంచ్ గోరిగె కలమ్మ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ టోర్నమెంట్ నీ సమర్ధవంతంగా నిర్వహించిన ఎన్టీఆర్ నగర్ తండా సేవాలాల్ యువసేన కమిటీ సభ్యులు అభినందించారు.ఈ టోర్నమెంట్ మొదటి భహుమతి: ఆకుల మైలారం.రెండవ బహుమతి: కటికపల్లి.మ్యాన్ ఆఫ్ ది సిరీస్: సంతోష్ ఆకుల మైలారం కు అందజేశారు ఈ కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీటి కాల్వ కబ్జా చేసి వెంచర్ చేస్తుంటే

# అధికారులు ఏం చేస్తున్నారు?

- నాల స్థలంలో వెంచర్‌కు ఎన్వోసి ఎలా ఇచ్చారు...?
- జిల్లా పరిషత్తు చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డి
- మండల సమావేశంలో ఇరిగేషన్ అధికారులను నిలదీత





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 10)ః శామీర్‌పేట పరిధిలో రెండెకరాల ప్రభుత్వ స్థలాన్ని అన్యాక్రాంతం చేస్తున్న అక్రమార్కుల పై చర్యలు తీసుకొని ఆ స్థలాన్ని కాపాడాలని సభలో అధికారులపై జిల్లా పరిషత్తు చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డి మండి పడ్డారు.బుధవారం మండల సర్వ సభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు అడిగిన సమస్యల ప్రశ్నల పై సంబంధిత అధికారులు బాధ్యతగా సమాదానం చెప్పాలని, అందుకు బాధ్యతగా పరిష్కార చర్యలను తీసుకోవాలి, ఏ మాత్రం నిర్లక్ష్యం వహించ రాదని చైర్మన్ అన్నారు. శామీర్‌పేట మండల పరిషత్ హాలులో ఎంపీపీ ఎల్లుబాయి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సభకు జడ్పీ ఛైర్మన్ శరత్ చంద్రా రెడ్డి ముఖ్యఅధితిగా విచ్చేసి ప్రజాప్రతినిధులకు రాజకీయాలకతీతంగా పూర్తి మద్దుతునిస్తు నిర్లక్ష్యం, అవినీతి అధికారులను కడిపారేశారు. శామీర్‌పేట గ్రామ పరిధిలోని సర్వేనెంబర్లు- 320, 321, 317, 319 లలో గల రైతుల పొలాల్లోకి వెళ్ళే ఆయకట్టు సాగు నీటి కాల్వను ప్రైవేట్ వ్యక్తులు దర్జాగా కబ్జా చేసి, అన్యాక్రాంతానికి పాల్పడి వెంచర్ చేస్తున్నారని ఆరు నెలలుగా మండల ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్న ఏ మాత్రం పట్టించుకోవడం లేదని. చోద్యం చూస్తున్నారని ఆ గ్రామ ఎంపీటీసీ సాయిబాబా మండల సభలో జడ్పీ ఛైర్మన్కు వవిరిస్తు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ విషయంపై ఇరిగేషన్ శాఖ మండల వర్క్ ఇన్స్పెక్టర్ వాసు సమాదామిస్తు శామీర్‌పేట పరిధిలో హెచ్ఎండిఎ వారు ఇచ్చిన అనుమతుల, నియమ నిబంధనల ప్రకారమే వెంచర్ చేస్తున్నారని చెప్పారు. దీంతో ఈ విషయం పై జడ్పీ ఛైర్మన్ స్పందిస్తు ఆ వెంచర్లో సాగు నీటి నాల ఉండగా ఇరిగేషన్ శాఖ అధికారులు ఎలా ఎన్వోసి ఇచ్చారని, ఇది ఆక్రమం, అన్యాక్రాంతం, అధికారులు అక్రమాలకు పాల్పడి ఎన్వోసీ ఇచ్చినట్లు తేటతెల్లమవుతోందని, అధికారుల పనితీరుపై నిలదీస్తు తీవ్రంగా మండిపడ్డారు. మీరు వెంటనే ఆ అక్రమ వెం చర్లోకి వెళ్ళి సమగ్ర న్యాయవిచారణ చేసి సాగు నీటి కాలువను యదావిధిగా చేసి వెంచర్ చేసిన యజమానుల పై కఠిన క్రిమినల్ వేటు వేయాలని జడ్పీ ఛైర్మన్ ఇరిగేషన్ మండల అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఇరిగేషన్ అధికారులు ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన తాను సహించేది లేదని తాను కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీవో మంగతాయారును జడ్పీ ఛైర్మన్ అదే శించారు. బొమ్మరాసిపేట పంచాయతీ కారోబార్ మల్లేశ్ విధులను సక్రమంగా నిర్వర్తించడంలేదని, లంచాలకు, ఆక్రమాలకు పాల్పడుతున్నాడని సభలో ఎంపీటీసీ ఇందిర ఆరోపిస్తు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సభలో పెద్ద అంశం రెవెన్యూ శాఖకే సంబందించినవే ఉం టాయని, సభకు తహశీల్దార్ హాజరుకాకుండ జూనియర్ అసిస్టెంట్ను పంపడం ఏమిటని, మా సమస్యలను మేము ఎవరికి చెప్పుకోవాలని మండల కోఆప్షన్ సభ్యుడు ముజీబ్, ఇతర సభ్యులు మండల సభలో ఆందోళన వ్యక్తం చేశారు. మండలాలలో అధికారులు సక్రమంగా పనిచేయడం లేదని, సభలో మేము మెర పెట్టుకున్న సమస్యల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని. మండల సభకు పంచాయ తీ కార్యదర్శులు హాజరుకాకపోవడం పట్ల సభ్యులు ఎంపీడీవో వాణిని తీవ్రస్థారు లో నిలదీశారు. దీంతో సభ సగం జరిగిన తరువాత ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులను సభలోకి పిలిపించగా వచ్చారు. ఈ విషయంపై జడ్పీ ఛైర్మన్చర్యలను తీసుకుంటానని హెచ్చరించారు. శామీర్‌పేట గ్రామ పరిధిలో సర్వేనెంబర్-1233లో గల రెండెకురాల ప్రభుత్వ భూమని కొందరు అక్రమార్కులు దర్జాగా కబ్జా చేశారని తాను గత ఆరు నెలలుగా ప్రజావాణిలో మండల తహశీల్దారు, ఆర్టీవో లకు పిర్యాదు పత్రాలను సమర్పించి మొర పెట్టుకున్న ఆ అక్రమ తంతు పై ఆ అధికారులు ఏ మాత్రం పట్టించుకుని తగు చర్యలను తీసుకోవడం లేదని ఆ గ్రామ ఎంపీటీసీ సాయిబాబ మండల సభలో అధికారుల పై విరచుకుపడుతు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం పై జడ్పీ ఛైర్మన్ స్పం దిస్తు రెవెన్యూ అధికారులు సభకు ఎవరచ్చారని ప్రశ్నింగా జూనియర్ అసిస్టెంటు అమ్జద్ వచ్చినట్లు సమాదానం చెప్పడంతో పక్కనే మండల రెవెన్యూ కార్యాలయ్ పెట్టుకుని తహశీల్దార్ మండల సభకు ఎందుకు రాలేదని తీవ్ర ఆగ్రహావేశంతో నిలదీశారు. నీవు ఎం చేయగలవని, సమస్యలను తీర్చగలవా అని జూనియర్ అసిస్టెంటుపై జడ్పీ ఛైర్మన్ విరచుకుపడ్డారు. వచ్చే మండల సభకు తహశీల్దార్ హాజరుకాపోయిన, ఈ సభలో ప్రజాప్రతినిధులు చెప్పిన రెవెన్యూ సమస్యలను బాధ్యతగా పరిష్కరించకపోయిన, ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన తాను సహించేది లేదని, ఆయన స్థానంలో కొత్త తహశీల్దార్ వస్తారని జడ్పీ ఛైర్మన్ ఆగ్రహంతో హెచ్చరించారు. స్థానిక సబ్రేజిస్ట్రేషన్ కార్యాలయాన్ని మండల కార్యాలయాల అవరణలో ఏర్పాటు చేయాలని మండల సభలో సభ్యులు డిమాండ్ చేస్తు తీర్మాణించారు. బొమ్మరాసిపేట పరిధిలో ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమ వెంచర్లను, గోదాములను నిర్మిస్తున్న తంతుపై కఠిన చర్యలను తీసుకోవాలని తాను గత ఆరు నెలలుగా ఎంపీవో, పంచాయ తీ కార్యదర్శికి ఎన్నో సార్లు పిర్యాదులు చేసిన పట్టించుకుని చర్యలను తీసుకోవడం లేదని, ఆ ఆక్రమార్కులతో కుమ్మక్కవుతున్నారని ఆ గ్రామ ఎంపీటీసీ ఇందిర సభలో ఎంపీవో మంగతాయారును, అధికారులను నిలదీస్తు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జడ్పీ చైర్మన్ స్పందిస్తు ఈ అక్రమ తంతుపై మీరెందుకు చర్యలను తీసుకోవడం లేదని, ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని, అది మీ బాధ్యత కార్యదర్శులను సభలోకి పిలిపించగా వచ్చారు. ఈ విషయంపై జడ్పీ ఛైర్మన్ స్పందిస్తు మండల సభకు మండల స్థాయిలో ఉన్న సంబంధిత శాఖల అధికారులందరు తప్పని సరిగా హాజరు కావాలని, ఇక నుంచి ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన గైర్హాజరైన అధికారుల పై తాను వేటు వేస్తానని హెచ్చరించారు. కాగా మం డల సభకు జడ్పీటీసీ అనిత లాలలయ్య, వైఎస్ ఎంపీపీ సుజాత, డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ మధుకర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడీఈ రమణారెడ్డి, సర్పంచ్లు, ఎంపీటీసీలు, కొందరు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

## 20 వరకు గురుకులాల్లో

# 5వ తరగతి ప్రవేశాలకు గడువు

**-బీసీ వెల్ఫర్ రెసిడెన్సీయల్ స్కూల్స్ ప్రాంతీయ సమన్వయ వికారాబాద్ జిల్లా అధికారి పీ. యాదయ్య**

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 10): 2024-25 విద్యా సంవత్సరానికి సంవత్సరానికి సంభందించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాలకు గడువు ను ఈ నెల 20వ తేది వరకు పొడగించారని బీసీ వెల్ఫర్ రెసిడెన్సీయల్ స్కూల్స్ ప్రాంతీయ సమన్వయ వికారాబాద్ జిల్లా అధికారి పీ. యాదయ్య బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులు అన్నారు. ఫిబ్రవరి 11న రాత పరీక్ష నిర్వహించి మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికన విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 180042545678 టోల్ ఫ్రీ నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

# జడ్పీ నిర్మాణ పనుల్లో వేగం పెంచండి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 10)ః ఫిబ్రవరి చివరిలోగా జడ్పీ నూతన భవనం నిర్మాణం పూర్తి అయ్యేలా నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి అధికారులకు ఆదేశించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో రూ. 10 కోట్లతో నిర్మిస్తున్న జడ్పీ భవన నిర్మాణ పనులపై జడ్పీలో పీఆర్ ఇంజినీర్లతో సమీక్షించారు. ఫిబ్రవరి చివరిలో వందశాతం పనులు పూర్తికావాలని సూచించారు. అలాగే జిల్లాలో మంజూరైన అంగన్వాడీ, డ్వాక్రా భవనాల నిర్మాణాలు కూడా త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే జడ్పీ అతిథి గృహాల నిర్మాణాలు పనుల్లో వేగం పెంచాలని, నిర్ణీత కాలవ్యవదిలో పూర్తి చేయాలన్నారు. పాత ఎంపీడీఓ కార్యాలయాల మరమ్మతులు కూడా కంప్లీట్ చేయాలని ఇది వరకే సూచించామని గుర్తు చేశారు. పనుల్లో నాణ్యత పాటించకుంటే గుత్తేదార్లపై, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రంలో జడ్పీ సీఈఓ జానకీరెడ్డి, డిప్యూటీ సీఈఓ శుభాషిణి, పీఆర్ ఈఈ ఉమేష్, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్ బాబు, డీఈఈలు పాల్గొన్నారు.

# చెంచుల జీవనోపాధికి మెరుగైన వసతులు కల్పించాలి

**మొదటి పేజి తరువాయి**అలాగే 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారందరి పేర్లను ఓటర్ జాబితాలో నమోదు చేయించి ఓటరు గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్ క్రింద ప్రతి చెంచు కుటుంబానికి హెల్త్ కార్డులతో పాటు పి యం జన్ ధన్ పథకం క్రింద బ్యాంకు ఖాతాలతో పాటు పంట రుణాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. అటవీ భూముల క్రమబద్దీకరణ కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలని అన్నారు. నల్ల కనెక్షన్లు లేని వారిని గుర్తించి ఆవాసాల వారిగా అన్ని గృహాలకు మిషన్ భగీరథ నీటిని అందించాలని సూచించారు. చెంచు కుటుంబాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం జన్ మన్ కార్యక్రమంలో భాగంగా ప్రకటించిన అన్ని పథకాలు అమలయ్యేలా రెండు రోజులలో అధికారులు పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈనెల 15న భారత ప్రధానమంత్రి చెంచుల అభివృద్ధి కొరకు ఎంపికైన జిల్లాల అధికారులతో మాట్లాడనున్నారని అధికారం అందరూ పాల్గొనాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వికారాబాద్ తాండూర్ ఆర్డీవోలు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, వైద్యాధికారి పాల్వాన్ కుమార్, తాసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుడే పుట్టిన బిడ్డకు సీ.పీ.ఆర్ చేసి

# ప్రాణాలు కాపాడిన కీసర 108 సిబ్బంది

### కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

కీసర,మేజర్‌న్యూస్ః అప్పుడే పుట్టిన బిడ్డకు సీ.పి.ఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కీసర 108 సిబ్బంది ఆ కుటుంబసభ్యులు చేత శభాష్ అనిపించుకున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని దమ్మాయిగూడ లో నివాసం ఉంటున్న దుర్గకి పురిటి నొప్పులు రావడంతో వారు108 సహాయంతో కీసర ప్రభుత్వ ఆసుపత్రికి బుధవారం చేరుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆ గర్భిణికి నార్మల్ డెలివరీ చేయగా పుట్టిన బిడ్డ కదలికలు లేకుండా అపస్మారక స్థితిలోకి పోయింది. గమనించిన అక్కడి వెంటనే వైద్య సిబ్బంది కీసర 108కు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న కీసర108 ఈ.ఎమ్.టి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్.) చిత్రం రవి అపస్మారక స్థితిలో ఉన్న బిడ్డ ను పరిశీలించి అంబులెన్స్ లోకి తీసుకొని, ఆక్సీజన్ సరఫరా చేస్తు అత్యవసర వైద్య నిపుణుల సలహాలు



తీసుకోని కీసర హాస్పిటల్ వారి సహాయంతో అంబులెన్స్‌లోనే సీ.పి.ఆర్ కార్డియో పల్మనరీ రిసర్సిటేషన్) ప్రారంబించారు. అపస్మారక స్థితిలో ఉన్న బిడ్డకు సీ.పి.ఆర్ చేసి బిడ్డ కదలికలు వచ్చేవరకు హార్ట్ బీట్ రావడం కోసం కృషిచేశారు. శ్వాస మంచిగా తీసుకోని ఆ బిడ్డ నార్మల్ కండిషన్ కోసం సుమారు 40 నిమిషాల సేపు శ్రమించి పుట్టిన బిడ్డ ప్రాణాలు కాపాడారు. కీసర 108 సిబ్బంది చేసిన కృషికి గర్భిణి దుర్గ కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉపాధ్యాయులు తలచుకుంటే

# పది పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చు

- విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 10)ః విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మార్చిలో నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలపై మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించి పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించాలని తెలిపారు. గతంలో పదవ తరగతి



పరీక్షలో ఉత్తీర్ణత శాతం తక్కువగా రావడానికి గల కారణాలు అన్వేషిస్తూ, మంచి ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులు తలచు కుంటే నాణ్యమైన విద్యతోపాటు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చునని కలెక్టర్ అన్నారు. ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు చేసుకోవాల ని కలెక్టర్ డీఈఓకు సూచించారు. పరీక్షల సమయంలో మండ లాల అధి కారులను విధుల్లో భాగస్వామ్యం చేయడం జరుగుతు ందని కలెక్టర్ తెలిపారు. ఈ సదస్సులో జిల్లా విద్యాశాఖ అధికా రి రేణుకాదేవి, డిసిఇబి చైర్మన్ అనంత రెడ్డి, ఏసిజిఇ రామ్ రెడ్డి, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామ శరణాలతో స్వాముల ఇరుముడి

## ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీ బాల మణికంఠ దేవాలయం





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి10):అయ్యప్ప నామ శరణాలతో శ్రీ బాల మణికంఠ దేవాలయ ఆవరణలో మద్ది జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం ఇరుముడి పూజలు వైభోపేతంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో మామిడిపల్లి శ్రీ బాల మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అయ్యప్ప మాల ధరించి 41 రోజులు కఠిన దీక్షలు పూని, శబరిమలై వెళ్ళుటకు అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకునేందుకు ఉదయాన్నే మామిడిపల్లి శ్రీ బాల మణికంఠ దేవాలయానికి చేరుకున్నారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణు ఘోష చేస్తూ భక్తి పరవశం నడుమ ఇరుముడి కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇరుముడి కార్యక్రమం అనంతరం కేరళలోని శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయ సహాయ అర్చకులు నంబూద్రి ఉన్నికృష్ణన్, ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో పూజలు చేశారు.ఎడ్ల కృష్ణారెడ్డి,వాసుదేవా రెడ్డి రఘువీర్ రెడ్డి సోదరులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చుక్క శివకుమార్, జగన్మోహన్ రెడ్డి గురుస్వామి, జైపాల్ రెడ్డి, నిమ్మల నరేందర్ గౌడ్,నందీశ్వర్ పాల్గొన్నారు.

## జోరుగా ముగ్గుల పోటీలు



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 10)ః సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని మల్లన్నటెంపుల్ వద్ద మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు, కృషి పౌండేషన్ వ్యవస్థాపకురాలు రూపారెడ్డి ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండుగలను పురస్కరించుకొని మహిళలోని ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం తమకెంతో ఇష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి విజేతగా విజయలక్ష్మి కి 5000, రెండో బహుమతి పావని కి 3000వేలు, మూడో బహుమతికి స్వప్నకి 2000 వేలే రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌లోని వివిధ కాలనీల మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## దేశంలో రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్‌కు ఉత్తమ స్టేషన్ అవార్డు రావడం అభినందనీయం : మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 10) : భారతదేశంలో రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్‌ను ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా కేంద్రమంత్రి అమిత్ షా తో అవార్డు తీసుకున్న సందర్భంగా సిఐ నాగేంద్రబాబు, ఏసీపీ గంగాధర్‌లను మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని, వాటన్నింటిని తట్టుకొని ముందుకు సాగడం కత్తిమీద సామేనన్నారు. ఒత్తిడిని తట్టుకొని రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ ముందంజలో నిలబెట్టడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బిజేఎంసీ బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మాలధారణ భక్తుల ఇరుముడులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 10):మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన అయ్యప్ప గురుస్వాములు, మాలధారణ భక్తుల ఇరుముడుల కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించినట్లు అయ్యప్పమాలధారణ కన్యస్వామి బొడ్డు సంతోష్ తెలిపారు. హైద్రాబాద్ కర్మాన్‌ఘాట్‌లోని అయ్యప్ప ఆలయంలో గురుస్వామి జమ్మిశెట్టి మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాడ్గుల మండల బిఆర్ఎస్ నాయకులు భట్టు ధర్మారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారణ గురుస్వాములు, భక్తులతో కలిసి అయ్యప్ప పడిపూజలో ప్రత్యేక పూజలలో ధర్మారెడ్డి పాల్గొన్నారని సంతోష్ తెలిపారు. అనంతరం మాలధారణ భక్తుల ఇరుముడుల కార్యక్రమాన్ని నిర్వహించగా స్థానికుల మంగళహారతుల మధ్య అయ్యప్ప గురుస్వాములు, గదస్వాములు, కన్యస్వాములు శబరిమలై అయ్యప్ప దర్శనానికి తరలివెళ్ళడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ గురుస్వాములు కాసుల శ్రీరాములు ప్రజాపతి, మసున శ్రీనివాస్, గదస్వామి సిరగొని నందు, కన్య స్వామి అభినవ్‌తో పాటు నాయకులు మట్ట పాండుగౌడ్, గడెల యాదగిరి, గడెల శంకర్, శివ తదితరులు పాల్గొన్నట్లు బొడ్డు శంకర్ తెలిపారు.

## యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

### మండల అద్యక్ష, కార్యదర్శులుగా బాలు నాయక్, జహీర్ ఆజాద్





మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 10) : యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం మండల కేంద్రంలో జిల్లా అద్యక్షులు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అద్యక్షులుగా బాలు నాయక్, ప్రధాన కార్యదర్శిగా జహీర్ ఆజాద్, ఉపాద్యక్షులుగా శ్యామల, యాదయ్య, కోశాధికారిగా రవీందర్, సభ్యులుగా మరికొందరిని ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల యూటీఎఫ్ అద్యక్ష, కార్యదర్శులు బాలు నాయక్, జహీర్ ఆజాద్ మాట్లాడుతూ మండలంలో సంఘం బలోపేతానికి కృషి చేస్తూ, ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సుగంధ, జిల్లా నాయకులు అజ్మత్ ఖాన్, శంకర్ నాయక్, తుల్జారామ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లవెల్లిలో సర్పంచ్ రాజు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

### గజమాలతో బిజెపి కార్యకర్తలు నాయకులు ఘనంగా సన్మానం



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 10): మండల పరిధిలో నల్లవెల్లి లో సర్పంచ్ దేరంగుల రాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం అనంతరం బిజెపి కార్యకర్తలు నాయకులు గజమాలతో శాలువాతో సన్మానించారు. స్నేహితులు. గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు కేకు కట్ చేసి తినిపించారు. భవిష్యత్తులో రాజకీయాలలో పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని జన్మదిన వేడుకలకు వచ్చిన ప్రతి ఒక్కరు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. జన్మదిన వేడుకలకు వచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు పెండ్యాల శ్రీనివాస్. మాదరగొనీ సుధాకర్. అశోక్. కొండ్రు శివ. నరేష్. ఆర్ యాదయ్య. శ్రీధర్ రెడ్డి. జీకే వెంకటేష్. బిజెపి నాయకులు కొండ మధుకర్ రెడ్డి. ఉప సర్పంచ్ పల్లప్ నరేష్. వినోద్ కుమార్. కాకులారం గణేష్. శిరమొని శేఖర్. పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### - ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం/ఆదిభట్ల,మేజర్ న్యూస్ (జనవరి 10): నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి భగవంతుని వేడుకున్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో ఆదిభట్ల మున్సిపాలిటీ తొర్రూరు గ్రామం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజా శ్యామలాదేవి అమ్మవారి హోమం మల్ రెడ్డి రంగారెడ్డి దంపతులు వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆధార్ సమస్యలు పరిష్కరించాలి

### -ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 10) ః ప్రజలకు అవసరాలకు అనుగుణంగా ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసి ఆధార్ సమస్యలు పరిష్కరించాలని ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్డీవో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... చేవెళ్ల నియోజకవర్గ మండల కేంద్రాల్లో ఆధార్ నమోదు కేవైసీ నమోదు చేయించుకోవడం కోసం విద్యార్థులు పాఠశాలలకు వెళ్లకుండా గంటల తరబడి నిలబడి ఆధార్ ఆప్డేట్ చేయించుకోవాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు, వృద్దులు గంటల తరబడి వేచించిన ఆధార్ తిప్పలు తప్పడం లేదన్నారు. సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారన్నారు. ప్రజలంతా ఆధార్ నమోదు చేయించడం కోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సంబంధిత అధికారులు మొండి వైఖరి వీడి వెంటనే మండలానికి నాలుగు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లేపల్లి శ్రీనివాస్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపూర్ రాజేష్ తదితరులు ఉన్నారు.

# నేవీ ప్రాజెక్టు పనులు ఫిబ్రవరిలో ప్రారంభం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సచివాలయంలో కలిసిన పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి మరియు,కమండో కార్తిక్ శంకర్ బృందం


సిఎం రేవంత్ రెడ్డి తో పరిగి ఎమ్మెల్యే రాం మ్మోహన్ రెడ్డి, నేవీ అధికారులు.

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 10)ః పరిగి నియోజకవర్గంలోని పూడూరు మండల పరిధిలోని దామగుండంలో ఫిబ్రవరిలో నెలలో నేవీ ప్రాజెక్టు పనులు ప్రారంభం కానున్నాయని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాంమ్మోహన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సచివాలయం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి నేవీ అధికారులతో కలిసి నేవీ రాడార్ పై చర్చించారు. ఈ సందర్భంగా వాటి పరిస్థితులపై మాట్లాడారు.

..పరిగి నియోజకవర్గం దామగుండం దేవాలయం ప్రాంతంలో దేవాలయానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అదే స్థలంలో దేవాలయాన్ని అభివృద్ధి చేస్తూ,ఎలాంటి పర్యావరణ హాని జరగకుండా అటవీ ప్రాంతంలో శత్రుదేశాలు మన దేశానికి హాని చేసే ప్రమాదం వున్నప్పుడు ప్రధానమంత్రి పర్యవేక్షణలో పని చేసే నేవీ జల అంతర్గాముల నిర్మాణం పరిగి నియోజకవర్గ ము పుడూరు మండలంలో ఏర్పాటు కావడం జరుగుతుందని వివరించారు. దీని ద్వారా పరిగి నియోజకవర్గం ముఖ్యంగా పుడూరు మండల వాసులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, అంతర్జాతీయ పాఠశాలలో పుడూరు వాసుల పిల్లలు చదువుకునే అవకాశం కలుగుతుందన్నారు. శంకర్ పల్లి దగ్గర బీడీల్ టౌన్ షిప్ మాదిరిగా పుడూరులో సైతం ఏర్పాటు కానున్నట్లు తెలిపారు.అనంతరం నావి కమండర్ కార్తిక్ శంకర్ ముఖ్యమంత్రి తొ మాట్లాడుతూ రాంమోహన్ రెడ్డి కష్టపడ్డందుకే ఈ ప్రాజెక్టు వొచ్చింది అని తెలపడంతో ముఖ్యమంత్రి స్పందిస్తూ మా ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి కోసమే ఈ ప్రాజెక్టు ఇస్తున్నామని చెప్పినట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో కల్నల్ హిమవంత్ రెడ్డి, సందీప్ దాస్ ,రాజ్ బీర్ సింగ్ ,మణిశర్మ,మనోజ్ శర్మ పాల్గొన్నారు.

# దౌల్తాబాద్‌లో గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి

## తహసిల్దార్ విజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్ శిరీష రమేష్



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 10)ః మండల కేంద్రంలో గతంలో దౌల్తాబాద్ పేరు మీద మంజూరైన బీసీ గురుకుల పాఠశాల షాదనగర్ చాటన్ పల్లిలో ఏర్పాటు చేయడం జరిగింది మళ్ళీ విద్యార్థుల భవిష్యత్తు కొరకు దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటుకు స్థల సేకరణ కోసం తహసిల్దార్ విజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిరీష రమేష్ కొడంగల్ బీసీ పనిచేస్తున్న టీజీటీ సైన్స్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



చౌడాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 10)ః విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని మరికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి అన్నారు.గురువారం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు.కృషి పట్టుదల క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని ప్రధానోపాధ్యాయు రాలు సరస్వతి విద్యార్థులకు సూచించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఎస్సీ వసతి గృహాల క్రీడోత్సవాలు

## ప్రారంభించిన శామీర్ పేట ఎం.పి.పి. దాసరి ఎల్లుబాయి





షామిర్ పేట్, మేజర్ న్యూస్ (జనవరి 10)ః మేడ్చల్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం వసతి గృహ విద్యార్థినీ, విద్యార్థులకు జిల్లా స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ క్రీడోత్సవాలు శామీర్పేట్ క్రీడా ప్రాంగణలో జరిగాయి. ఇందులో క్రీడోత్సవాలలో ఎస్సీ బాలుర వసతి గృహాలకు చెందిన ఎస్సీ బాలబాలికలు పాల్గొన్నారు.ఈ పోటీలలో గెలుపొందిన వసతి గృహాల విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి.

**కబడ్డీలో ఘట్ కేసర్‌కు మొదటి స్థానం:**

ఇందులో, కబడ్డీ మొదటి స్థానం ఎస్సీ బాలుర వసతి గృహం ఘట్కేసర్ దక్కించుకుంది. అలాగే, రెండవ స్థానం : ఎస్సీ బాలుర వసతి గృహం యాప్రాల్ దక్కించుకుంది. మేడ్చల్ కు వాలీబాల్ లో మొదటి స్థానం: అలాగే, ఎస్సీ బాలుర వసతి గృహం మేడ్చల్ వాలీబాల్ లో మొదటి బహుమతిని లుచుకోగా, రెండవ బహుమతిని ఎస్సీ బాలుర వసతి గృహం యాప్రాల్ గెలుచుకుంది. అలాగే, ఖోఖో లో మొదటి బహుమతిని ఎస్సీ బాలుర వసతి గృహం యాప్రాల్, రెండవ బహుమతిని ఎస్సీ బాలుర వసతి గృహం మేడ్చల్ గెలుచుకున్నాయి.

**బాలికల విభాగంలో:** బాలికల విభాగంలో ఫస్ట్, సెకండ్ బహుమతులను ఎస్సీ బాలికల వసతి గృహం దుండిగల్, ఎస్సీ బాలికల వసతి గృహం మేడ్చల్ లు గెలుచుకున్నాయి.

**వాలీబాల్ మొదటి స్థానం:** ఎస్సీ బాలికల వసతి గృహం దుండిగల్, రెండవ స్థానాన్ని ఎస్సీ బాలికల వసతి గృహం మేడ్చల్ గెలుచుకున్నాయి. అదేవిధంగా, ఖోఖో మొదటి స్థానాన్ని ఎస్సీ బాలికల వసతి గృహం దుండిగల్, రెండవ స్థానాన్ని ఎస్సీ బాలికల వసతి గృహం మేడ్చల్ పొందాయి.అలాగే, లాంగ్ జంప్, షాట్ పుట్, రన్నింగ్ 200 మీటర్ల లో బాలికలకు, బాలురకు నిర్వహించి మొదటి, ద్వితీయ బహుమతులు ప్రధానం చేశారు.

**ముఖ్య అతిథిగా హాజరైన శామీర్ పేట ఎం.పి.పి ఎల్లుబాయి:**

ఈ క్రీడోత్సవాలకు శామీర్ పేట ఎం.పి.పి. దాసరి ఎల్లుబాయి హాజెరయ్యారు. అలాగే, ఎడ్పిటిసి అనిత, సర్పంచ్ బిలాసాగరం బాలమణి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జి.వినోద్ కుమార్, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ బలరామారావు, సహాయ ఎస్సీ అభివృద్ధి అధికారి శ్రీకర్ రెడ్డి, పిడి మురళీకృష్ణ, పి.ఈ.టిలు జి. సత్తిరెడ్డి, ఎన్. వెంకటనారాయణ, గోపాల చారి , ఆర్. రాధిక , జి. శ్వేత, మేడ్చల్ జిల్లా షెడ్యూల్డ్ కులాల వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# సంస్కృతి టౌన్‌షిప్‌కు ఆర్‌టిసి బస్సు


ఆర్‌టిసి బస్సును ప్రారంభిస్తున్న కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 10) : పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్‌షిప్‌కు టీఎస్‌ఆర్‌టిసి బస్సును బుధవారం స్థానిక కౌన్సిలర్, టౌన్ షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టౌన్‌షిప్ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉప్పల్, సికింద్రబాద్‌కు ఆర్‌టిసి బస్సును పునరుద్ధరించడం హర్షనీయమని అన్నారు. టౌన్‌షిప్ వాసులు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్‌షిప్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువులకు ప్రత్యేక అంబులెన్స్ వాహనాలు

## మేడ్చల్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి జాన్ షాహిద్





కీసర,మేజర్‌న్యూస్ః మేడ్చల్ జిల్లాలో రెండు కొత్త నవజాత శిశువులకు ప్రత్యేక అంబులెన్స్ వాహన సేవలు అందిస్తున్నామని అని తెలియజేశారు. మేడ్చల్ జిల్లాలో ఎక్కువ శాతం గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయని దీంతో గర్భిణీలకు డెలివరీ కొరకు 108 అంబులెన్స్ కి కాల్స్ వస్తుంటాయన్నారు. ప్రసవం కొరకు, పురిటి నొప్పుల బాధతో అంబులెన్స్ సేవలు అందించే సమయంలో చాలా సార్లు అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం చేయాల్సి వస్తుందని అటువంటి పరిస్థితుల్లో పుట్టే బిడ్డలకు ప్రాణ ప్రాయం ఉండే అవకాశం ఉందన్నారు. అలాంటి అత్యవసర పరిస్థితుల్లో నవజాత శిశువుల సంరక్షణ కొరకు ప్రత్యేక పరికరాలు మరియు సదుపాయాలు కోసం మేడ్చల్ జిల్లాలో రెండు నవజాత శిశువుల అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. నవజాత శిశువులకు ప్రత్యేక పరికరాలు ఉపయోగించి, అతవ్యసర సమయంలో సీ.పి. ఆర్ చేయడం, శ్వాస అందించడం, మరియు నవజాత శిశువు సంరక్షణ, చేయడం జరుగుతుందని అప్పుడే పుట్టిన బిడ్డలకు ఎలాంటి ఇన్ఫెక్షన్స్ రాకుండా ఉండాలంటే వారికి ప్రత్యేక సదుపాయాలూ కల్పిస్తున్నామన్నారు. ఇలాంటి ప్రత్యేక సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వ సహకారంతో ఈ.ఏమ్.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసు అనే సంస్థ పనిచేస్తుందని తెలిపారు. ఎంతో నైపుణ్యంతో ఎమర్జెన్సీ డాక్టర్ల సలహాలు సూచనలను సక్రమంగా అమలు చేస్తూ అత్యవసర పరిస్థితుల్లో నుంచి నవజాత శిశువులను మామూలు స్థితిలోకి తీసుకువచ్చి ప్రాణ ప్రదాతలుగా మేడ్చల్ జిల్లా లోనే ముందు వరుసలో కీసర 108 నిలుస్తున్నారు. మన కీసర 108 సిబ్బంది చిత్రం రవి బృందం ఇలా ఎన్నో సార్లు అత్వవసర పరిస్థితుల్లో ఉన్న తల్లీ బిడ్డల్ని కాపాడిన ఈ.ఏమ్.ఆర్.ఐ సంస్థ ప్రభుత్వ అధికారులు, స్వచ్చంద సేవ సంస్థ కూడా గుర్తించి ఆరు సార్లు ప్రశంస పత్రాలు అందజేసిందని జిల్లా అధికారి జాన్ షాహిద్ ప్రశంసించారు.

## 5వ తరగతి ప్రవేశానికి

# దరకాస్తులు చేరుకోవాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( జనవరి 10)ః

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ, జనరల్ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో, 5వ తరగతిలో ప్రవేశానికి ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థుల నుంచి ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆ పాఠశాలల జిల్లా కన్వీనర్ మాధవరం శ్రీనివాస్ కోరారు. బుధవారం ఆయన ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, ధరఖాస్తుదారులు ఈ నెల 20లోగా తమ సమిపంలోని ఏదైన గురుకులపాఠశాలను గానీ, ,https://tgcet.cgg.gov.in వెబ్ సైట్ ను సంప్రదించవచ్చన్నారు.

# మంత్రి జూపల్లికి ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుల ఘన స్వాగతం





కొత్తూరు, మేజర్‌న్యూస్(జనవరి 10): కన్హాశాంతి వనం పర్యటనలో భాగంగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు బుధవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ వద్ద కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగళ్ళ హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికిన అనంతరం స్థానిక పరిస్థితులను ఆయన మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.పల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్, మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు నీరటి చందన్, ఆకుల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వ్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం - కడ్తాల్ సర్పంచ్ లక్ష్మీనర్సింహ్మారెడ్డి, సి.ఐ శివప్రసాద్






కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 10): సర్వ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా దివ్యాంగులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, పోలీసు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్‌లు అన్నారు. వికలత్వం శాపం కాదని, దివ్యాంగులంతా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి అన్ని రంగాల్లో రాణించాలని, దివ్యాంగులకు స్వచ్ఛంద సంస్థలతో పాటు ప్రతి ఒక్కరు తగిన తోడ్పాటునందించాలని వారు కోరారు. కడ్తాల్ మండల కేంద్రంలో బుధవారం సర్వ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ సహకారంతో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సి.ఐ శివప్రసాద్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వ్ సంస్థ ద్వారా, సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి సహకారంతో ఉచితంగా అందిస్తున్న వీల్ చైర్లు వాకర్స్ కుట్టు మిషన్లు దుప్పట్లు మరియు బస్సు పాస్‌లను సి.ఐ చేతులమీదుగా దివ్యాంగులకు అందజేశారు. అదేవిధంగా చిన్నారి బాలబాలికలకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సి.ఐ శివప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఉండాలని, అన్ని విధాలుగా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అనిల్ కుమార్, నీరజ, శ్రీనివాస్, దివ్యాంగుల మండల, గ్రామ అధ్యక్షులు వెంకటేష్ , వార్డుసభ్యులు, నాయకులు రామచంద్రయ్య, సిద్దిగారి దాసు, జంగయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వైద్యశాలపై డిసిఏ అధికారుల దాడులు



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 10): ప్రైవేట్ వైద్యశాలపై డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన ఫార్మసీ మందులను స్వాధీనం చేసుకున్న సంఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎంపీ పటేల్ గూడ లో బుధవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకి సంబంధించిన వివరాల ప్రకారం డ్రగ్స్ అధికారులు మాట్లాడుతూ ఎంపీ పటేల్ గూడా గ్రామంలో కె.హనుమంతరావు ఫార్మసీ అనుమతి లేకుండా ప్రైవేట్ వైద్యశాలను నిర్వహిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం ప్రకారం దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడిలో హనుమంతరావు అనే ఆర్ఎంపీ డాక్టర్ యాంటీబయోటిక్స్, అనాల్జీసిక్స్, యాంటీ అల్సర్ డ్రగ్స్, యాంటీహైపర్టెవ్ తో పాటు 87 రకాల మందులతో వైద్యం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ఫార్మసీ మందులపై డ్రగ్స్ సంబంధించిన లైసెన్స్ లేకుండా అక్రమంగా నిలువ పెట్టడంతో భారీ సంఖ్యలో మందులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఫార్మసీ అనుమతి లేకుండా మందులు విక్రయిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ దాడిలో అంజుమ్ అబిదా, వి రవికుమార్, జె నాగరాజు, ఎల్ రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలు బూటకం- మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 10): ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు బూటకమని జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల,మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులతో సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకాలు పంపిణీ చేయడంలో కాలయాపన చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రజల సమక్షంలో ఉద్యమం ఉధృఎతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి సంక్షేమ పథకాలు ఏర చూవుతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అధిక మెజార్టీ సాధించడానికి నాయకులంతా సమాయత్తం కావాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి. తాళ్ల మహేష్ గౌడ్, కొప్పు జంగయ్య, కిషన్ గౌడ్, బుగ్గ రాములు, చీరాల రమేష్, చేరుకొని రాజు నిట్టు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

## శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 10 ): గ్రామీణ క్రీడాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం కొందుర్గు మండల కేంద్రంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్4 క్రికెట్‌టోర్నమెంట్‌ను వీర్లపల్లి శంకర్ ప్రారంభించి ఆయన మాట్లాడుతూ... క్రీడలతో మానసిక దృఢత్వానికి తోడ్పడుతాయని అన్నారు. గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించడం వల్ల నైపుణ్యం అయిన క్రీడాకారులను గుర్తించడం జరుగుతుందని అన్నారు. విధ్యతోపాటు క్రీడలలో రాణించాలని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి రాజేష్ పటేల్, ఎమ్మార్వో రమేష్‌కుమార్, దామోదర్‌రెడ్డి కావలి యాదయ్య, గోవర్ధన్‌గౌడ్, గోపాల్, మహేందర్ ,అనిత, ఎంపిటిసిలే సర్పంచులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఉదారతను చాటుకున్న సీఎం రేవంత్ రెడ్డి

## జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి



సత్యలతకు నియామక పత్రం అందజేస్తున్న డీజీపీ

కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 10): గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనాలా కాకుండా కేసీఆర్ లా నియంతలా వ్యవరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తరువాత సామాన్యులు కూడా ముఖ్యమంత్రికి సమస్యలను తెలిపే విధంగా ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించడం ప్రభుత్వం పరమైన సమస్యలకు పరిష్కారం చేయడం ప్రజాపాలనకు నిదర్శనం అని కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.గత ప్రభుత్వంలో మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన స్థానిక ఎమ్మెల్యే సొంగా శేఖర్ కుటుంబ సభ్యులు అనేక మార్లు కారుణ్య నియామకమై అభ్యర్థన చేసినా స్థానికత కారణం చూపుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగం నిరాకరించారన్నారు. రాచకొండ పోలీసు కమిషనరేట్ అంబర్ పేట పోలీసు హెడ్ హెడ్ క్వార్టర్స్ లో సొంగా శేఖర్ విధులు నిర్వర్తిస్తూ 2021 సెప్టెంబర్ 30న రాచులూర్ గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయారని, అతని భార్య సత్యలత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందడంతో స్థానికత కారణం చూపుతూ రెండేళ్లుగా ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి గత ప్రభుత్వం నిరాకరించగా, బాధితులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తమ కుటుంబ దీనస్థితిని తెలపగా, సత్వరమే స్పందించిన ముఖ్యమంత్రి మానవతా దృక్పథంతో నిబంధనలు సడలించి ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర డీజీపీ రాచకొండ సీపీ లకు ఆదేశాలు జారీ చేశారన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం డీజీపీ రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇవ్వవలసినదిగా సిపి రాచకొండ ఉత్తర్వులు జారీ చేయగా, సిపి రాచకొండ గారు రాచకొండ పోలీసు కమిషనర్ కార్యాలయములో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా నిబంధనలు సడలించి ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగంలో సమర్ధవంతంగా నీతి, నిజాయితీతో పనిచేయాలని, భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని కమిషనర్ భరోసా ఇచ్చారని దీనితో సీఎం కు కప్పాటి కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికుల పిల్లలకు ఉపకార వేతనము కొరకు

# దరఖాస్తులు ఆహ్వానం

● కార్మిక శాఖ సహాయ కమిషనర్ శ్రీనివాసరావు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 10)ః తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి క్రింద అమలు చేయుచున్న సంక్షేమ పథకాలలో భాగంగా దుకాణములు మరియు వాణిజ్య సంస్థలు, కర్మాగారములు, మోటారు రవాణా సంస్థలు సహకార సంస్థలు ధార్మిక లేదా ఇతర ట్రస్టులలో పని చేయుచున్న కార్మికుల పిల్లలు మరియు కార్మికులకు ఈ దిగువ తెలియ చేసిన కోర్సులలో 2022-23 విద్యాసంవత్సరములో ఉత్తీర్ణులయిన వారికి ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనముల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కార్మిక శాఖ సహాయ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. దరఖాస్తు ఫారములు సంబంధిత, సహాయ కార్మిక కమిషనర్ వారి కార్యాలయములో పొందవచ్చునుని తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తులు 15-02-2024 లోపుగా సంబంధిత కార్మిక శాఖ కార్యాలయములో సమర్పించవలెను. అసంపుర్తిగాయున్న లేక గడువు తరువాత సమర్పించబడిన దరఖాస్తులు తిరస్కరించబడునన్నారు.

| | | |
|---|---|---|
| 1. | 10వ తరగతి | రూ. 1000 |
| 2. | ఐ.టి.ఐ | రూ. 1000 |
| 3. | పాలిటెక్నిక్ | రూ. 1500 |
| 4. | ఇంజనీరింగ్ | రూ. 2000 |
| 5. | మెడిసిన్ | రూ. 2000 |
| 6. | లా | రూ. 2000 |
| 7. | బి.ఎస్.సి ( అగ్రికల్చర్ ) | రూ. 2000 |
| 8. | బి.ఎస్.సి ( వెటర్నరి ) | రూ. 2000 |
| 9. | బి.ఎస్.సి ( నర్సింగ్ ) | రూ. 2000 |
| 10. | వి.ఎస్.సి ( హార్టికల్చర్ ) | రూ. 2000 |
| 11. | బి.సి.ఎ | రూ. 2000 |
| 12. | యం.సి.ఎ | రూ. 2000 |
| 13. | బి.పార్మసి, యం.పార్మసి | రూ. 2000 |
| 14. | బి.బి.ఎ | రూ. 2000 |
| 15. | యం. బి.ఎ | రూ. 2000 |
| 16. | డిప్లమా ఇన్ మెడికల్ లేబోరెటరీ టెక్నిషియన్ | రూ. 2000 |
| 17. | పి.జి.డిప్లమా ఇన్ మెడికల్ లేబోరెటరీ టెక్నిషియన్ | రూ. 2000 |

అభ్యర్థులు వారి క్లాసు లేదా కోర్సులలో మార్కుల శాతం ఆధారంగా ఎంపిక చేయ బడతారు. ఎంపిక అయిన అభ్యర్థులకు ఉపకారవేతనాలను సంబంధిత సహాయ కమిషనర్లు మేడే నాటికి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామన్నారు.

# ప్రభుత్వ భూములను కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

● ఘనపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్
● తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేత



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 10)ః ప్రభుత్వ భూములను కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఘణపూర్ మాజీ సర్పంచ్ బిజ్జారం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మురళీధర్ కి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఘణపూర్ గ్రామ పరిధిలోని 150, 152, 06, 125, 107,18,64 మరియు 25,02,143,109,11 సర్వేనంబర్లలోని భూములలో కొంతభాగం కొందరు కబ్జాలకు పాల్పడటం జరిగిందని ఇట్టి సర్వే నంబర్లలో ఉన్న ప్రభుత్వ స్థలాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వాస్తవరూపంలో పేద ప్రజలకు చెండాల్సిన భూములలో ఉన్న నాయకులు మరియు వివిధ స్థాయిలలో ఉన్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని పెర్కొన్నారు.

# అంచలంచెలుగా ఎదిగిన వరాల సిరాజోద్దీన్

● జిల్లా సాధన కోసం పోరాటం
● జేఏసీ కన్వీనర్‌గా కీలక పాత్ర
● ప్రసాద్ కుమార్ గెలుపు కోసం మహర్నిశలు కృషి
● కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమకం



గత ఎన్నికల ప్రచారంలో సిరాజోద్దీన్ మాట్లాడుతూ..



సిరాజోద్దీన్

మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 10)ః మలి దశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉధృతంగా నడుస్తున్న సమయంలో వరాల సిరాజుద్దీన్ మండల టిడిపి పార్టీ నుండి రాజకీయాల్లోకి అడుగుపెట్టాడు. మోమిన్ పెట్ మండలం నుండి తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం జేఏసీ తరపున మోమిన్ పేట్ నుండి వికారాబాద్ వరకు తెలంగాణ రాష్ట్రం కోసం జేఏసీ తో పాటు పాదయాత్ర చేశారు. రాష్ట్ర అవతరణ తర్వాత తెలుగుదేశం పార్టీ నుండి నాయకులు టిడిపి పార్టీ ఎందరో వీడుతున్నప్పటికి తను మాత్రం ప్రజా సమస్యలపై పోరాడుతూ ముందుకు సాగాడు. అదే సమయంలో వికారాబాద్ జిల్లా సాధనలో మోమిన్ పెట్ మండల అఖిల పక్షాన్ని ఏర్పాటు చేసి వికారాబాద్ జిల్లా కోసం 17 రోజులు ఉద్యమాలు చేసి వికారాబాద్ జిల్లా సాధించడంలో మండల జేఏసీ తరపున కీలక పాత్ర పోషించాడు. మోమిన్ పేట్ మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ప్రయాణికులకు మౌలిక సదుపాయాల కోసం పోరాడి బస్టాండ్ లో సమస్యలపై కృషి చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఉన్న సివిల్ సప్లై గోదాం మర్పల్లి మండలానికి తరలించడం కోసం కొంతమంది నాయకులు ప్రయత్నం చేస్తే గత కలెక్టర్ దివ్య దేవరాజ న్ దృష్టికి తీసుకెళ్లి సివిల్ సప్లై గోదాం మోమిన్ పేట్ లో ఉండేలా కృషి చేశారు. మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రి చేయాలంటూ అనేక ఉద్యమాలతో పాటు మూడు రోజులు నిరాహార దీక్ష చేసి 30 పడకల ఆసుపత్రి మండల కేంద్రంలో ఉండటానికి కీలకపాత్ర పోషించాడు. 2018లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తుల భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ కోసం మండలం మొత్తం విస్తృతంగా ప్రచారం చేసి తన వంతు తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నాడు.

2018 ఎన్నికల తర్వాత గడ్డం ప్రసాద్ కుమార్ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో 2021 లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత సభ్యత్వ నమోదులో మండలంలోని అన్ని గ్రామాలు తిరుగుతూ అత్యధిక సభ్యత్వం చేశారు. వరాల సిరాజుద్దీన్ సేవలను గుర్తించిన గడ్డం ప్రసాద్ కుమార్ మోమిన్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన రాజీవ్ క్విజ్ కాంపిటేషన్ కార్యక్రమాన్ని యువతలో తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాడు. రాజీవ్ గాంధీ హాత్ సే హ త్ జో డో పాదయాత్రలో పాల్గొని సంగారెడ్డి జిల్లా నుండి కామారెడ్డి జిల్లా వరకు మూడు రోజుల పాటు పాదయాత్ర చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 6 గ్యారెంటీ హామీలను కచ్చితంగా అమలు అవుతాయని ప్రజల్లో నమ్మకం తెచ్చి ప్రసాద్ కుమార్ గెలుపుకు కీలక పాత్ర వహించారు.

# ఆడపిల్లల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఎస్ బలరాం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 10)ః మహిళ, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నీ మహిళ సాధికారత కేంద్రం ద్వారా స్థానిక వికారాబాద్ పట్టణంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు బేటి బచావో బేటి పడావో ప్రోగ్రాం లో భాగంగా బాలికలందరికీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఎస్ బలరాం మాట్లాడుతూ... బాలహక్కులు మరియు మహిళా హక్కులు వారి చట్టాల గురించి వివరించారు. అలాగే ఆడపిల్లల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, వారిని విద్య పరంగా అభివృద్ధి చేయాలని అన్ని రంగాల్లో ముందు ఉండాలని చెప్పారు అలాగే మీకు ఎటువంటి సమస్యలు ఉన్న బాలల హెల్ప్ లైన్ నెంబర్ 1098 ,మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181, వృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14567, దివ్యాంగుల హెల్ప్ లైన్ నెంబర్ 155326 నంబర్లను సంప్రదించగలరని కోరారు. ఇంకా ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ వైస్ ప్రిన్సిపాల్ సబిహ సుల్తానా మాట్లాడుతూ... మేము ప్రభుత్వ పథకాలను మరియు హెల్ప్ లైన్ నెంబర్లను వినియోగిస్తాము అలాగే మా పిల్లలందరూ ప్రభుత్వ అందించే పథకాలను వినియోగించుకునే విధంగా బాలికలకు బాలికలను ప్రోత్సహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం బ్లెండర్ స్పెషలిస్ట్, వరలక్ష్మి, బాబు, రాందాస్, కేజీబీవీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈ నెల చివరిలోగా సి.ఎం.ఆర్ లక్ష్యాలని పూర్తి చేయాలి

రైస్ మిల్లులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( మేడ్చల్,10):జిల్లాలో సీఎంఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ఎఫ్‌సిఐ కి అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ జిల్లాలోని కొల్తూరు,లాల్ గాడి మలక్ పేట లోని రైస్ మిల్లుల ను తనిఖీ చేశారు. గోదాంలో నిల్వ, సీఎంఆర్‌లో పెట్టిన వివరాలు, బకాయి రికార్డులను పరిశీలించారు. అలాగే, రైస్ నాణ్యతను పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ నెలాఖరు లోగా బకాయిలు ఉన్న సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలని రైస్ మిల్లర్ల యజమానులను ఆదేశించారు. రోజు వారి లక్ష్యాన్ని పూర్తి చేయడంపై దృష్టి సారించాలన్నారు. లేని యెడల క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

# శబరి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 10)ః

కుల్కచర్ల మండల కేంద్రంలోని అయ్యప్ప సేవా సమితి స్వాములు విశ్వేంద్ర చారి, శ్రీకాంత్ రావు,బంటు నర్సింహా, లోకేష్, కేశవులు, రాంచంద్రయ్య, సతీష్ తదితరులు బుధవారం శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి ఇరుముడి కట్టుకుని బయలు దేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి గురు స్వాములు ఈశ్వరయ్య,చందు అయ్యప్ప స్వాముల కుటుంబ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.



ఇరుముడిలతో అయ్యప్ప స్వాములు

# బహుజన వీరుడు పండుగ సాయన్న

- పేదరికంలో అలమటిస్తున్న ప్రజల కోసం పోరాడిన మహానుభావుడు
- అఖిల భారత ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశ్ ముదిరాజ్
- ఇప్పాయిపల్లిలో పండుగ సాయన్న విగ్రహా ఆవిష్కరణ


విగ్రహావిష్కరణ చేస్తున్న నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 10): పేదరికంతో అలమటిస్తున్న ప్రజల కోసం పోరాడి బడుగు వర్గాలకు అన్నం పెట్టిన మహానుభావుడు, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న ముదిరాజ్ అని అఖిల భారత ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి, పండుగ సాయన్న విగ్రహదాత కాసాని వీరేశ్ ముదిరాజ్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో గ్రామ ముధిరాజ్ సంఘం అధ్యక్షుడు రాములు అధ్యక్షతన పండుగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ... పేదరికంలో అలమటిస్తున్న ప్రజలకు అన్నంపెట్టిన మహానుభావుడు పండుగ సాయన్న అని అన్నారు. పేద బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం తపించిన పండుగ సాయన్న ఆశయాలు గొప్పవని అన్నారు. కులకచర్ల మండల పరిధిలోని తిర్మలాపూర్, ఇప్పాయిపల్లి పరిసర గ్రామాల్లో పేదల అభివృద్ధి కోసం తనవంతుగా కృషిచేశారని అన్నారు. అనగారిన వర్గాల అభివృద్ధి కోసం పోరాటం నిర్వహించిన గొప్ప యోధుడు పండుగ సాయన్న అని కొనియాడారు. ఆయన


సమావేశంలో మాట్లాడుతున్న కాసాని వీరేష్ ముదిరాజ్

ఆశయాలు ఆదర్శమని, గ్రామాల్లో ఆయనకు అన్ని వర్గాల ప్రజలు అభిమానిస్తున్నారని తెలిపారు. ఆర్బీఎల్ ఫ్యాక్టరీ ఎండీ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పండుగ సాయన్న బడుగు బలహీనవర్గాల అభున్నతి కోసం కృషిచేసిన గొప్పనాయకుడని కొనియాడారు. ఇప్పాయిపల్లిలో ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం ముదిరాజ్ సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు చంద్రలింగం, ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, న్యాయవాధి బాలముకుందం, మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, ఇప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ అనురాధబాల్రెడ్డి, ఎంపీటీసీ పద్మరఘుగౌడ్, చౌడాపూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కృష్ణ, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు ద్యానమోని శ్రీనివాస్, బాబయ్య, శ్రీశైలం, మధు, పి అనంతయ్య, ఏబీబీఎస్ తాలుకా అధ్యక్షుడు కూల్నాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు రామస్వామి, ఇప్పాయిపల్లి గ్రామ మత్స్యకారుల సంఘం గాదె రామయ్య, ఉపాధ్యక్షుడు వెన్నచేటి న్న చెంద్రయ్య, ప్రధాన కార్యదర్శి మొగులయ్య, గ్రామ కమిటి అధ్యక్షుడు గూళ్ల వెంకటయ్య, వెన్నచేటి నర్సింలు, కామారం అంజిలయ్య, య్య, వెంన్నచేటి ఆంజనేయులు, బొవ్వని నర్సింలు, రేణి వెంకటయ్య, కామారం రాములు, పినమోని నర్సింలు, ధ్యానమోని రాములు, తరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

- ఈనెల 12న చేవెళ్లలో స్వామి వివేకానంద విగ్రహావీష్కరణ..
- హాజరుకానున్న స్పీకర్ గడ్డ ప్రసాద్..

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 10) : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఈనెల 12న చేవెళ్ల గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహావీష్కరణ కార్యక్రమం ఉంటుందని చేవెళ్ల గ్రామసర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి అన్నారు. బుధవారం విగ్రహా ఏర్పాట్ల పనులను పరిశీలించారు. స్వామివివేకానంద విగ్రహావీష్కరణ కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. మాట్లాడుతూ..నేటి యువతీ, యువకులు స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. భారతదేశ ఖ్యాతీని, మన సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారతదేశంలోనూ, పాశ్చాత్య దేశాలోనే తన గురువు రామకృష్ణ పరమహంస పేరు మీదుగా రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి ఎందరో విద్యావంతులను సమాజసేవకు అంకితం చేశారన్నారు. యువతకు స్ఫూర్తిగా, మార్గనిర్ధేశకుడిగా నిలించిన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చేవెళ్లలో ఆయన విగ్రహం ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమన్నారు. విగ్రహావీష్కరణ కార్యక్రమానికి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అభిమానులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



## మోడల్ స్కూల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల



మహేశ్వరం, మేజర్ న్యూస్ (జనవరి10): టిఎస్ మోడల్ స్కూల్ మహేశ్వరం (తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల) నందు 2024-25 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో గల 100 సీట్లకు మరియు 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీ సీట్ల ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయిందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.ధనుంజయ్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆన్లైన్ ద్వారా ఈనెల 12వ తేది నుండి ఫిబ్రవరి 22వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.ఏప్రిల్ 7వ తేదీన ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు 6వ తరగతి ప్రవేశ పరీక్ష మరియు మధ్యాహ్నం 2గంటల నుండి సాయత్రం 4గంటల వరకు 7వ తరగతి నుండి 10వ తరగతులలో గల ఖాళీ సీట్లకు ప్రవేశ పరీక్ష వుంటుందని తెలిపారు.దరఖాస్తు రుసుం జనరల్ విద్యార్థులకు రూ.200 మరియు ఎస్సీ,ఎస్టీ, బీసి,దివ్యాంగులకు,ఇతర విద్యార్థులకు రూ.125 వుంటుందని తెలిపారు.హల్ టికెట్స్ ఏప్రిల్ 1వ తేది నుండి ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు.మిగతా వివరాల కోసం హెచ్ పి టి టి/తెలంగాణ స్. సిజిజి. గౌవ్ట్.ఇన్ వెబ్సైటులో సంప్రదించగలరు.మరిన్ని వివరాల కోసం 9849746567, 9603150011 ఫోన్ నంబర్లలో సంప్రదించగలరు.

## దోపిడీ కేసును చేధించిన పోలీసులు

★ వివరాలు వెల్లడించిన సీఐ కాశీ విశ్వనాథ్



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 10) : మండలంలోని రంగాపూర్ లో జరిగిన దోపిడీ కేసును పోలీసులు చేధించారు. దోపిడీకి పాల్పడిన నిందితుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు జాటావత్ మహేష్ వద్ద నుండి 29 గ్రాముల బంగారు పుస్తెలు తాడు, రూ.1500 నగదు, ఒక సెల్‌ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను మంచాల సీఐ కాశీ విశ్వనాథ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. ఈ నెల 7న సాయంత్రం 4 గంటల వ్యవధిలో మీర్‌పేట్‌లోని తన కూతురి ఇంటికి వెళ్లడానికి ఎంజీబీఎస్ బస్టాప్‌లో ఆటో కోసమని వేచి చూస్తున్న కొవ్వూరి లక్ష్మి(74) ని, ఆటో డ్రైవర్ జాటావత్ మహేష్ తన కూతురు ఇంటికి తీసుకెళ్తానని చెప్పి ఆటో ఎక్కించుకొని రంగాపూర్ దగ్గరికి తీసుకొచ్చి వృద్దురాలిని బెదిరించి 29 గ్రాముల బంగారు పుస్తెలు తాడు, రూ. 5 వేల నగదు, ఒక సెల్‌ఫోన్‌ను లాక్కొని అక్కడి నుండి నిందితుడు పారిపోయాడు. ఇదే విషయంపై ఆ వృద్దురాలు మంచాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఈ కేసును ప్రత్యేక చొరవ తీసుకున్న రాచకొండ కమీషనర్ సుదీర్ బాబు, మహేశ్వరం డీసీపీ సునితా రెడ్డి, ఎల్‌బీ నగర్ క్రైమ్ డిసీపీ అరవింద్ కుమార్ ఆద్వర్యంలో సీసీఎస్ ఎల్‌బీ నగర్, మంచాల పోలీసు సిబ్బందితో కలిసి రెండు బృందాలుగా ఏర్పడి 48 గంటల్లోనే నిందితున్ని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.

## మల్కాజిగిరి పార్లమెంటు హస్తం గతం వేసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌లతో సీఎం రేవంత్ రెడ్డి



పీర్జాదిగూడ, మేజర్ న్యూస్ (జనవరి 10): త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికలలో మల్కాజిగిరి స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి భవనంలో జరిగిన మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కాంటెస్టేడ్ అభ్యర్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తీసుకోవాల్సిన ప్రణాలికలు, జాగ్రత్తలను తెలిపారు. అదే విధంగా అయా నియోజకవర్గాలలో అభివృద్ధి కోసం కావాల్సిన వివరాలు, నిధుల కేటాయింపులపై కూడా చర్చించారు... ఈ సందర్భంగా మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ..

మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి కావాల్సిన నిధులు, ఇతర అంశాలపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించినట్లు తెలిపారు.

## ప్రజాదనాన్ని దుర్వినియోగం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు

పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి


స్ట్రీట్ వెండర్స్ స్టాల్స్‌ను కూలగొట్టిన అధికారులు
మీడియాతో మాట్లాడుతున్న తుంగతుర్తి రవి

పీర్జాదిగూడ, మేజర్ న్యూస్ (జనవరి 10): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లోని వార్డు 15 లో నిర్మించిన స్ట్రీట్ వెండర్స్ యొక్క స్టాల్స్ ను కార్పొరేషన్ వారు తీర్మానం చేసుకుని నిర్మించిన తర్వాత రెవెన్యూ అధికారులు వచ్చి కూలకొట్టడంతో అధికారుల మధ్య ఉన్న సమన్వయ లోపం కనిపిస్తుందని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అన్నారు. ప్రజాదనాన్ని దుర్వినియోగం చేస్తే ఊరుకునేది లేదన్నారు. స్ట్రీట్ వెండర్స్ స్టాల్స్‌ను కులకొట్టడంతో మున్సిపల్ ఆఫీస్ వద్ద నిరసనను వ్యక్తం చేసి ప్రజాధనమును వృధా చేయకుండా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్, మజర్, మనిరాం నాయక్(మిసాల నాయక్ ), సోమయ్య,ప్రణయ్, శరత్ గౌడ్, మహేష్ నాయక్ మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 'హిట్ అండ్ రన్' చట్టాన్ని రద్దు చేయాలని లారీ డ్రైవర్‌ల ధర్నా



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 10): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లారీ డ్రైవర్‌లు ధర్నా చేశారు. బుధవారం బొంరాస్‌పేట్ మండల పరిధిలోని తుంకిమెట్లలో జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. వారు మాట్లాడుతూ కొత్త చట్టాలతో కేంద్ర ప్రభుత్వం తమ హక్కులను కాల రాస్తుందని ఆరోపించారు. లారీ యజమాన్యాలకు సంబంధం లేకుండా కొత్త చట్టాల ప్రకారం వాహన ప్రమాదం జరిగితే డ్రైవర్లదే బాధ్యతగా రూ.7లక్షల జరిమానా, 10 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తే తమను నమ్ముకొని ఉన్న కుటుంబాల పరిస్థితి ఏంటనీ ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# వృధాగా పోతున్న మిషన్ భగీరథ త్రాగునీరు

## పట్టించుకోని మిషన్ భగీరథ అధికారులు



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 10)ః రాష్ట్రంలో ప్రజలకు ఏర్పడుతున్న త్రాగు నీటి సమస్యను పరిష్కరించడానికి గత బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకం ను ప్రారంబించింది. దిని ద్వారా ప్రతి ఇంటి కి మంచినీటిని సరఫరా చేసేందుకు పథకాన్ని అమలు పరుస్తోంది కానీ ప్రస్తుతం పైప్ లైన్ పలిగి నీరు వృధాగా పోతున్నా పట్టించుకునే వారే లేరు ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ప్రతి ఇంటి కి మంచినీటిని సరఫరా చేసేందుకు పథకాన్ని ప్రవేశ పెడితే అధికారుల అండతో కాంట్రాక్టర్స్ తమ ఇష్టానుసారం వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కరని ప్రజలు గుస గుస లాడుతున్నాయి వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జీన్ గుర్తి గ్రామ సమీపంలో మిషన్ భగీరథ తాగునీటి ట్యాంకు మంగళవారం అర్ధరాత్రి నుండి వృధాగా త్రాగునీరు పోతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో సమీపంలోని మైనార్టీ రెసిడెన్షియల్ సమీపంలో నీరు చేరి రోడ్డు ఇరువైపులా నీటిమయమైందని ఆ చుట్టుపక్క గ్రామాల ప్రజలు ఆవేదన తెలిపారు 150 కిలో లీటర్ల సామర్థ్యం గల ట్యాంకు నిర్మించింది. ఈ ట్యాంకు ద్వారా ప్రతిరోజు 20 గ్రామాలకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాల్సి ఉంది అయితే బుధవారం రోజు ఆయా గ్రామాలకు సరపర కావలసిన నీరు అంతా ట్యాంక్ కింది భాగం నుండి వృధాగా పోవడంతో పలువురు మిషన్ భగీరథ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జినుగుర్తి గ్రామ చివరలో నిర్మించిన ట్యాంకును సందర్శించి నీటిని నిలిపి వేయాలని కోరుతున్నారు ఈ విషయంపై అధికారి ప్రతిభను వివరణ అడగగా కొంతమేరకు నీరు పోయిన విషయం వాసవి మేనని నీటిని వెంటనే బంద్ చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను ఎదగాలి

- ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలి
- కరన్ కోట్ ఎస్ఐ మధుసూదనా రెడ్డి





తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 10)ః తాండూరు మండలం జినుగుర్తి చౌరస్తా సమీపంలో తెలంగాణ అల్ప కుల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు క్రమశిక్షణ సమాజంలో ఎలా మెలగాలి, తోటి విద్యార్థులతో ఎలా ఉండాలి అనే దానిపై అవగాహన కార్యక్రమం ప్రిన్సిపల్ గంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా కరణ్ కోట్ ఎస్ఐ మధుసూదనారెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులు, కుటుంబానికి సమాజానికి ఉపాధ్యాయులకు, మంచి పేరు తీసుకువచ్చి సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు ప్రభుత్వం, కుటుంబాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కుటుంబాలు బాగుపడి తల్లిదండ్రులు ఆర్థికంగా విద్యార్థి దశ నుండే అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు, చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా( బానిసలు కాకుండా) సమాజానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పేర్కొన్నారు, కొంతమంది విద్యార్థులు ఇతర విద్యార్థులకు ఇబ్బంది కలిగించకుండా వారికి ప్రిన్సిపాల్ గంగయ్య యాదవ్ సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారుపాఠశాలలో తరగతులు కొనసాగుతున్న సమయంలో తోటి విద్యార్థులు ఉపాధ్యాయుడు పాఠం చెబుతున్న సమయంలో ఇబ్బందులకుగురు చేస్తారని అలా ఎవరు కూడా ఇబ్బందులు కలిగించకుండా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధిస్తున్న సమయంలో శ్రద్ధగా వినాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ పాఠశా ల ప్రిన్సిపల్ గంగయ్య యాదవ్ వార్డెన్ సమీర్ ఉపాధ్యాయులు అబ్దుల్లామీద్ సంజయ్ గౌడ్ డి శంకర్ అయిషా వన్నిసా అమర్ నాయక్ నరసింహులు మహేష్ తదితరులు ఉన్నారు.

## హిట్ అండ్ రన్ ' కేసులో శిక్ష పెంపుపై

# డ్రైవర్లు భగ్గు ఎందుకు...?

- కీసర ఔటర్ రింగ్ వద్ద ధర్నా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 10)ః కేంద్ర సర్కారు తీసుకొచ్చిన భారత న్యాయ సంహిత చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు మొదలయ్యాయి. బుదవారం మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల హైవే,ఇతర రోడ్లపై డ్రైవరులు నిరసనలు చేశారు. హిట్ అండ్ రన్ కేసుల్లో డ్రైవర్లకు విధించే శిక్షను రెండేళ్ల నుంచి పదేళ్లకు పెంచడాన్ని దేశ, రాష్ట్ర వ్యాప్తంగా లారీ, ప్రైవేటు బస్ డ్రైవర్లు జాతీయ రహదారులను నిర్బంధించారు. డ్రైవర్ల సంఘాల అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, భారత న్యాయ సంహిత చట్టంలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు.

**పాత చట్టం వర్సెస్ కొత్త చట్టం:**
పాత చట్టం ప్రకారం హిట్ అండ్ రన్ కేసులో డ్రైవర్లు దోషిగా తేలితే రెండేళ్ల జైలు శిక్ష విధించేవారు. కొత్తగా తీసుకొచ్చిన భారత న్యాయ సంహిత చట్టంలో పదేళ్లు జైలు శిక్ష, రూ.ఏడు లక్షల జరిమానా విధించేలా నిబంధనలు చేర్చారు. ఇలాంటి రూల్స్ వల్ల కొత్త వారు డ్రైవింగ్ వృత్తిని చేపట్టేందుకు ముందుకు రారని డ్రైవర్ల సంఘాలు ఆరోపిస్తున్నాయి. "ఉద్దేశపూర్వంగా యాక్సిడెంట్ చేయాలని ఏ డ్రైవర్ కూడా అనుకోడు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి స్వయంగా తరలిస్తే.. మూక దాడి జరిగే ముప్పు ఉంటుందనే భయంతో డ్రైవర్ అక్కడి నుంచి వెళ్లిపోతాడు. కొన్నిసార్లు పొగ మంచు కారణంగా ప్రమాదాలు జరుగుతాయి. అందుకే డ్రైవర్‌కు పదేళ్ల జైలు విధించడం సరికాదు" అని డ్రైవర్ల సంఘాల నాయకులు అంటున్నారు.



## దళిత బంధు పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

- దళిత బహుజన నాయకులు



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 10)ః కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు అన్యాయం చేస్తుందని వికారాబాద్ జిల్లా దళిత బంధు సాధన సమితి దళిత సంఘాల అధ్యక్షులు వెంకటయ్య ఎర్రన్ పల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో దళిత బంధు సాధన సమితి దళిత బంధు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి దళిత బంధు పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వం దళితుల అభివృద్ధికి పేద దళిత కుటుంబాలకు దళిత బంధు పథకాన్ని ఇచ్చి వారి అభివృద్ధికి దళిత బంధు పథకాన్ని మంజూరు చేసింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పథకాన్ని కొనసాగించకుండా దళితులపై వ్యతిరేకత చూపిస్తుందని మండిపడ్డారు. దళిత బంధు పథకాన్ని కల్యాణ లక్ష్మి పథకాన్ని గృహలక్ష్మి పథకాన్ని యధావిధిగా కొనసాగించి పేదలకు ఆసరాగా ఉండాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వాలు మారిన కొన్ని పథకాలను యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన నాయకులు రామన్న, బుచ్చన్న,శ్రీనివాస్ ,పెంటన్న ,అశోక్, సురేష్ ,రవి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారం గ్రామంలో వేరుశనగ పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 10)ః మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో రైతులు సాగు చేస్తున్న వేరుశనగ పంటను బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వేరుశనగ పంటలపై వచ్చే అగ్గి తెగులు గురించి రైతులకు సలహా సూచనలు సూచనలు తెలియజేశారు. వీరి వెంబడి ఏఈఓ సంజీవ్ రాథోడ్, తైలోక్య మాజీ మండల రైతు బంధు అద్యక్షుడు వెంకట్ ముదిరాజ్,ఉపసర్పంచ్ గొల్ల ఉలేందర్ రైతులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ధరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ 80 శాతం పూర్తి

★ మండల ప్రత్యేక అధికారి మల్లేశం



ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 10)ః ప్రజా పాలన ఆన్లైన్ ప్రక్రియ 80 శాతం పూర్తి కావడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి మల్లేశం తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం,శ్రీ శక్తి భవన్లో ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్ చేస్తున్న ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం లో మొత్తం 12724 ధరఖాస్తులు రావడం జరిగిందన్నారు. దాంట్లో 80% ధరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేసినట్లు తెలిపారు. ఇంకా 20% దరఖాస్తులు పూర్తి కావలసి ఉందని ఆయన తెలిపారు. నేటితో ఈ ధరఖాస్తుల ప్రక్రియ పూర్తి కావడం జరుగుతుందని తెలిపారు. వీరితోపాటు ఇన్చార్జ్ ఎంపీడీవో చెన్నారెడ్డి,ఎంపీ ఓ షఫీ ఉల్లా ఖాన్ ఉన్నారు.

# చిన్నారుల్లో దాగిఉన్న ప్రతిభను ఉపాధ్యాయులు వెలికితీయాలి

▶▶ కడ్తాల్ ప్రగతి ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా విద్యార్థుల విజ్ఞాన వస్తు ప్రదర్శన ▶▶ ముఖ్య అతిధులుగా హాజరైన సర్పంచ్, ఎంపిటిసి, ఎంఇఓ, టిపిసిసి సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పలువురు నాయకులు ▶▶ విజ్ఞాన వస్తు ప్రదర్శన అనంతరం ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు








కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 10): విద్యార్థినీ, విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభా పాఠవాలను వెలికితీసేలా ఉపాధ్యాయులంతా కృషిచేయాలని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మరెడ్డి, ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్‌లు కోరారు. చిన్నారులకు విద్యతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాల పట్ల మక్కువ పెరిగేలా తరగతి గదులే వేదిక కావాలని వారు పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో బుధవారం సైన్స్ ఎగ్జిబీషన్ (విజ్ఞాన వస్తు ప్రదర్శన) కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జ్ విద్యాధికారి సర్దార్‌నాయక్, గ్రామ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మరెడ్డి, ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, కడ్తాల్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్‌నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్‌లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం 352 మంది విద్యార్థినీ, విద్యార్థులచే తయారు చేయబడిన 162 సాంకేతిక పరికరాలతో కూడిన ప్రదర్శనలను తిలకించారు. ఈ ప్రదర్శనల్లో ప్రధానంగా చంద్రయాన్ 3, స్ట్రక్చర్ ఆఫ్ బ్రెయిన్, రోబో కారు, గణిత పార్క్, సోలార్ ఎనర్జీ, స్మార్ట్ హెల్మెట్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులతో పాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులు గంగాపురం చెన్నకిషన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సామాజికవేత్త పాలాది ఆంజనేయులు వివిధ పార్టీల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు చేగూరి వెంకటేష్ , మంగళపల్లి నర్సింహ్మ, బిచ్చ నాయక్, సిద్దిగారి వెంకటేష్, మండల పరిధిలోని వివిధ ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అరుణ , జంగయ్య, ధనంజనేయులు, ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు శ్రీనివాస్‌గౌడ్, చుక్క అల్లాజీగౌడ్, వెంకటయ్య, సుధీర్‌రెడ్డి, మనోజ్, బ్రిలియంట్ కాలేజ్ ప్రిన్సిపల్ రఘుపతిరెడ్డి, ప్రగతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కె.సువర్ణగోవర్ధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బిను, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కడ్తాల్‌లో గుర్తుతెలియని కారు ఢీకొని వ్యక్తి మృతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 10): కడ్తాల్ మండల కేంద్రం సమీపంలో 765 జాతీయ రహదారి పక్కనుండి కూలి పనిచేసే ఓ వ్యక్తి నడుచుకుంటు వెళ్తుండగా గుర్తుతెలియని కారు వేగంగా వచ్చి ఢీకొనడంతో సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందినట్లు కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు. సంఘటనకు సంబంధించి ఆయన తెలిపిన వివరాల ప్రకారం కడ్తాల్ మండలం రేఖ్యతాండకు చెందిన నేనావత్ కృష్ణ (45) అనే వ్యక్తి మండల కేంద్రంలో రహదారి పక్కనుండి హైద్రాబాద్ వైపు నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో విక్రమ్ రెస్టారెంట్ ముందు అతివేగంగా వచ్చిన గుర్తుతెలియని కారు కృష్ణను ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. అదే విధంగా గుర్తుతెలియని కారుకు ముందు వెళ్తున్న మరో వాహనాన్ని సైతం ఢీకొట్టి సదరు కారుతో సహా డ్రైవర్ పరారైనట్లు సి.ఐ తెలిపారు. ఈమేరకు మృతుడు కృషణ భార్య సోని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ శివప్రసాద్ వివరించారు.

# జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు

జగద్గిరిగుట్ట మేజర్ న్యూస్ : మేడ్చల్ జిల్లా, జగద్గిరిగుట్టలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం హుండిలు లెక్కింపు చేపట్టారు. గత నాలుగు నెలలకు గాను రూ. 2,90,410 ఆదాయం వచ్చినట్లు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు. దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు చైర్మన్ ఏ వేణుగోపాలు, జి పాపిరెడ్డి, ఆర్ ప్రవీణ్ కుమార్ గుప్తా, ఈ వెంకటేష్, మహేష్, దేవాలయ అర్చకులు ఎం విజయ్ కుమారాఆచార్యులు, స్థానిక నాయకులు ఏ సత్యనారాయణ, ఈ శివకుమార్, ఎం సురేష్ కుమార్, వెంకటేశులు, మల్లికార్జున రెడ్డి ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. ఈ హుండీల పర్యవేక్షణ అధికారి వివి సుబ్రహ్మణ్యం, దేవాలయ ఈవో జై కృష్ణమాచార్యుల పర్యవేక్షణలో జరిపించారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాలలో రాణించాలి



దుండిగల్ మేజర్ న్యూస్ : మున్నూరు కావులు ఐక్యంగా ఉండి రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాలలో రాణించాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కోరారు. బుధవారం గండి మైసమ్మలోని జిల్లా పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్నూరు కావు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా హెచ్ఎంటీ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ డైరీ, బీఆర్ఎస్వీ మేడ్చల్ జిల్లా క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంఘం సభ్యులు, బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ...

**-ఈనెల 20న చివరి గడవు -ఫిబ్రవరి 11న ఎంట్రన్స్ పరీక్ష -6,7,8వ తరగతుల ఖాళీలకు ఎంట్రన్స్ పరీక్ష -ఫిబ్రవరి 15 చివరి గడువు -మార్చి 3న ఎంట్రన్స్ పరీక్ష -ప్రిన్సిపాల్ నర్సింహ్మ**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 10) : గురుకుల పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మియాపూర్ మహాత్మా జ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహ్మ తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... సోషల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, జనరల్, బీసీ వెల్ఫేర్, మహాత్మా జ్యోతిరావుపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 4వ తరగతి పూర్తి చేసి విద్యార్థులు 5వ తరగతిలోకి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఈనెల 20వ తేది వరకు గడువు ఉందని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 11న ఎంట్రన్స్ పరీక్ష ఉంటుందని, 4వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 6,7,8వ తరగతుల ఖాళీలకు ఎంట్రన్స్ పరీక్ష....

మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో 6,7,8 తరగతులల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మియాపూర్ మహాత్మాజ్యోతి రావుపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహ్మ తెలిపారు. తమ పాఠశాలలో 6,7,8 తరగతుల్లో మొత్తం 20 ఖాలీలు ఉన్నాయన్నారు. పిబ్రవరి 15వ తేది వరకు గడువు ఉందని విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మార్చి 3న ఎంట్రన్స్ పరీక్ష ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సర్వే నెంబర్ 1007 స్థలంపై ఆరోపణలు సరికాదు

అల్లాపూర్, మేజర్‌న్యూస్ : భాగ్యనగర్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ, కూకట్‌ల్లి మండలం సర్వే నెంబర్ 1007 స్థలంపై పూర్తిగా అవగాహన లేకుండా ఆరోపనలు చేయడం సరికాదని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని భాగ్యనగర్ సొసైటీ అధ్యక్షుడు రాజా ఉమారెడ్డి ఆవేధన వ్యక్తం చేసారు. సర్వే నెంబర్ 1007లో ఉన్న స్థలం ఎంత ఉన్నది కూడా తెలియ కుండా ఏదో నొటికి వచ్చినట్లు స్టేట్‌మెంట్లు ఇస్తున్నారని ఆరోపించారు. సీపీఐ నేత నరసింహ చేసిన ఆరోపనణలను ఖండిస్తూ భాగ్యనగర్ సొసైటీ కమిటీ సభ్యులు బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు రాజా ఉమారెడ్డి మాట్లాడుతూ భాగ్యనరగ్ సొసైటీ భూమి మొత్తం 349 గుంటల భూమిని రైజర్‌జంగ్ వారసులు, భాగ్యనగర్ సొసైటీ ద్వారా చట్టపరంగా రిజిస్టరు చేయవలసి యుండగా, వివిధ కోర్టుల్లో వాద్యములు కొనసాగుట వలన వారి వారసులు రిజిస్టరు చేయుటకు వ్యతిరేకించడం వలన, రంగారెడ్డిజిల్లా కోర్టు వారే భాగ్యనరగ్ సొసైటీకి 167 ఎకరాలు రిజిస్టర్ చేసారని తెలిపారు. ఈ మొత్తాన్ని నాలుగు లే అవుటులుగా గ్రామ పంచాయితీ అనుమతి ఇచ్చిందని తెలిపారు. సుమారు 1400 మందికి భాగ్యనర్ సొసైటీ ప్లాట్లు రిజిస్టరు చేసి పొజీషన్ కల్పించిందని తెలిపారు. సభ్యులు అందరు వారి వారి ప్లాట్లలో పొజిషన్‌లో ఉన్నారని అన్నారు. జిల్లా కోర్టు నుంచి, హైకోర్టు, సుప్రింకోర్టు వరకు అనేక కేసులు ప్రస్తుతానికి ఉండట వలన బిల్లింగ్ పరిమిషన్‌లు తీసుకొనుటకు ప్రయత్నంలో జాప్యం జరుగుతుందని అన్నారు.

# ధారూర్‌లో సామాజిక తనిఖీ ప్రజావేధిక బహిరంగ సభ



ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 10): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ధారూర్ మండల 14 వ విడత సామాజిక తనిఖీ గత నెల 30 వ తేదీ నుండి ఈ నెల 10వ తేదీ వరకు 17 నెలలకు సంబంధించిన ఉపాధి హామీలో జరిగిన పనిపై మండల పరిధిలోని 32 గ్రామపంచాయతీలలో సామాజిక తనిఖీ బృందంతనిఖీ నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలో ని ఎంఈఓ కార్యాలయం ముందు నిర్వహించిన పబ్లిక్ క్లియరింగ్ లో సామాజిక తనిఖీ వారు గ్రామాలలో నిర్వహించిన తనిఖీ వివరాలను అధికారుల ముందు వెల్లడించారు. కూలీ పని, మెటీరియల్ ఖర్చు మొత్తం రూపాయలు 1,47,62,535 చేసినట్లు వెల్లడించారు. కూలీలు పనిచేసిన మస్టర్ లపై ఏపీఓ, టిఏల సంతకాలు లేకుండానే కూలీలకు పేమెంట్ జరిగినట్లు వెల్లడించారు. దీనికి స్పందించిన డిఆర్ డీఓ కృష్ణన్ సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డి ఆర్ డి ఓ స్టీవెన్ నీల్, అంబుడ్స్ మెన్ రాములు, జెడ్పిటిసి సుజాత, జిల్లా విజిలెన్స్ అధికారి భార్గవి, ఎస్ ఆర్ పి యాదగిరి, ఎంపీడీవో చెన్నారెడ్డి ఏపీఓ సురేష్, డిఆర్ పి లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## టీఎస్ పి.ఆర్.టి.యు 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

### ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ

### పిఆర్‌టియు నాయకులు లక్ష్మయ్య, పట్లోళ్ల పురుషోత్తం రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 10): తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద యూనియన్ పిఆర్‌టియు నిత్యం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తూ, విద్యార్థులకు బోధనను అందిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు, ప్రతిష్టలు తెచ్చే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే ఊదలో ఒక ఉపాధ్యాయుడి పని చేస్తారని తెలుపుతూ బుధవారం మండల పరిధిలోని కరణ్ కోట్ ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో టీఎస్ పిఆర్టియు 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ, ప్రతి ప్రభుత్వ పాఠశాలకు పంపిణీ చేసినట్లు పి ఆర్ టి యు తాండూరు మండల నాయకులు లక్ష్మయ్య పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు డి రవికుమార్, సుశీల, అనిల్ కుమార్, మధుసూదనా రెడ్డి, బాలకృష్ణ, విజయ్ కుమార్, మాణిక్, నరేందర్, రాజేశ్వర్, మధుసూదన్, ప్రభు, బలరాజ్, శ్రీనివాస్, రమేష్ కుమార్, రమేష్, మనోహర్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

### అవుశాపూర్ ప్రథమ పౌరురాలు ఏనుగు కావేరి మచ్చేందర్‌రెడ్డి



క్రీడలను ప్రారంభించి మాట్లాడుతున్న ఏనుగు కావేరి మచ్చేందర్‌రెడ్డి

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 10): విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడల్లోనూ రాణించాలని అవుశాపూర్ గ్రామ ప్రథమ పౌరురాలు ఏనుగు కావేరి మచ్చేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అవుశాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో బుధవారం నిర్వహించిన స్పోర్ట్స్‌డే కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కావేరి మచ్చేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని, విద్యార్థిని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని తద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగు మచ్చేందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, ఉపాధ్యాయురాలు శైలజ, కార్మేల్, విశ్వశాంతి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### ★ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 10): దోమ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సముదాయంలో గురువారం ఉదయం పది గంటలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించబడునని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా పరిగి శాసనసభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొని తన చేతుల మీదుగా మండల పరిధిలో వివిధ గ్రామాలకు సంబంధించిన 68 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రభుత్వ అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, లబ్ధిదారులకు తెలియపరచి సకాలంలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.

## అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 10): ఈ నెల 22న అయోధ్యలో శ్రీరామచంద్రుల విగ్రహాప్రతిష్టాపన పురస్కరించుకొని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని బొక్కొనిగూడ, పరమేశ్వరినగర్, టీచర్స్‌కాలనీ, గ్రీన్‌హిల్స్ కాలనీలలో గ్రామ హిందూ సంరక్షక్ బొక్క రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి తిరిగి రామనామ స్మరణంతో అయోధ్య శ్రీరాముడి అక్షింతల వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బొక్క రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ హిందువుల చిరకాల స్వప్నమైన అయోధ్య రామమందిర నిర్మాణం భారతీయులం దరికీ శుభపరిణామమని అన్నారు. అయోధ్య నిర్మాణంతో ప్రపంచ దేశాలు ప్రధాని మోడీ వైపు చూస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బీఎల్ ఎండీ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 10): కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాండూరు పట్టణానికి చెందిన ఆర్బీఎల్ ఎండీ బుయ్యని శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తాండూరు శాసనసభ్యుడిగా తన సోదరుడు బుయ్యని మనోహర్ రెడ్డి విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బి ఎస్ అంజనేయులు, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, నాయకులు కనకం మొగులయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొలుసని శ్రీధర్ రెడ్డి, ఎంపిటిసి సిహెచ్ ఆనందం, గాంగ్యా నాయక్, రమేష్, నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నేషనల్ యూత్ ఫెస్టివల్‌కు ఎంపికైన

# ఏయూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

### అభినందించిన ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.మల్లేష



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 10): అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నేషనల్ యూత్ ఫెస్టివల్‌కు ఎంపికయ్యారని యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.చెన్నకేశ మల్లేష తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎంపికైన వాలంటీర్లు కె.అనీష్‌చంద్ర, ఎం.సౌమ్యనాశిక్‌లను యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ డా.విజయ్‌కుమార్‌తో కలసి ఆయన సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా డా.మల్లేష మాట్లాడుతూ ఈ నెల 27న మహారాష్ట్రలో జరగనున్న యూత్ ఫెస్టివల్‌లో ఎంపికైన వాలంటీర్లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు జి.కిరణ్‌కుమార్, చిన్న శ్రీనివాసరావు పాల్గొని ఎంపికైన వాలంటీర్లను అభినందించారు.

# నేడు పత్తి కొనుగోలు బందు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 10): నేడు అమవాస్య కారణంగా జిల్లాలోని అన్ని పత్తిమిల్లుల్లో కొనుగోలును నిలిపివేయనున్నట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాని ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి రేపు యదావిధిగా ప్రతి మిల్లుల్లో కొనుగొలు కొనసాగుతుందని తెలిపారు.

## రైస్ మిల్లర్లు సిఎంఆర్ డెలివరీ చేయాలి

### అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 10): కష్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) జనవరి 31 వ తేదీలోపు వంద శాతం ఎఫ్.సి.ఐ కి చేరవేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ రైస్ మిల్లర్లకు సూచించారు. బుధవారం యాలాల్ మండలంలోని బాలాజీ, వెంకట పద్మావతి రైస్ మిల్స్‌ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రోజువారి లక్ష్యానికి అనుగుణంగా రైస్ మిల్లర్లు సిఎంఆర్ డెలివరీ చేయాలన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు అందరూ గడువులోపు సీఎంఆర్ ను ఎఫ్సిఐ కి చేరవేసేలా చూడాలని రైస్ మిల్లర్ల జిల్లా అధ్యక్షులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా ధాన్యం స్టాక్, గన్ని బ్యాగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాలేశ్వర్ గుప్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

### అఖిల భారత బంజారా సేవాసమితి జిల్లా అధ్యక్షుడు రాహుల్ నాయక్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 10): నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని అఖిలభారత బంజారా సేవ సమితి జిల్లా అధ్యక్షుడు రాహుల్ నాయక్ అన్నారు. సాల్వీడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పాలేపల్లి దశరథ రెండు రోజుల క్రితం చనిపోవటం జరిగింది. విషయం తెలుసుకొని బుధవారం బాధిత కుటుంబని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఆయన మాటాడుతూ... బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కాంగ్రెస్ నాయకులు విఠల్, హన్మంతు, లక్ష్మయ్య, బాలు, తదితరులు పాల్గొన్నారు.